ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 25, మే 2026 16 పేజీలు




2వ పేజీలో...




పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో

## అవగాహన కల్పించాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







# పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**యాసంగి ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కు అభినందనలు**

**సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి**

**ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయి**


**గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు**

**మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తి చేయాలి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి పాల్గొన్న డిప్యూటీ సిఎం**




**ఖమ్మం మే 24, ప్రభాతవార్త**

పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా కొనుగోలు నిర్వహించిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేశారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 1,23,560 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, అందులో 1,12,922 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, మరో 16 వేల టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధి లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం కూడా వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో పంట అవశేషాలను కాల్చకుండా టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీరం వద్ద భక్తుల సందడి

**లింగధారణ మహిళలు ఇన్నోవేటివ్ పూజా విధానంతో ప్రత్యేక శ్రద్ధ**

**బోట్లలో షికారు చేసిన యువత**

**జంగమ దేవర దర్శనం కోసం క్యూలైన్లో బారులు తీరిన భక్తులు**

**మహాదేవపూర్, మే 24, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో జరిగిన సరస్వతి అంత్య పుష్కరాల వేడుకలో గోదావరి నదిస్ఫూర్తి వద్ద భక్తుల భాగస్వామ్యం అధికంగా కనిపించింది. ఉదయం నుండే భక్తులు, మహిళలు వందల సంఖ్యలో గోదావరి తీరం వైపు తరలారు. దర్శన కోసం ఏర్పాటైన క్యూ లైన్స్‌లో భక్తులు శాంప్రదాయంగా నిలబడి, జంగమ దేవరుణ్ని దర్శించుకోవడానికి సజీవ ఉత్సాహంతో ఉన్నారు. లింగధారణ చేసిన మహిళల ప్రత్యేక పూజలుఆకట్టుకున్నాయి. కొన్ని మహిళా బృందాలు పరస్పర సమన్వయం ద్వారా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వర్తించారు. లింగధారణను ధ్యానంగా స్వీకరించిన ఎంపిక చేసిన మహిళలు శంకుస్థాపన, నైవేద్యాదానాలు, మంత్రపాఠాలతో తెలుగు సాంప్రదాయానికి అనుగుణంగా పూజలను నిర్వహించారు. పూజల సమయంలో భక్తులు ఆధ్యాత్మికంగా ఆనందం పొందినట్లు వ్యక్తిపరిచారు. వీకెండ్ కావడంతో యువత బోట్లను తీసుకుని గోదావరి నదిలో షికారు చేసి ప్రజలలో మంచి స్పందన చూశారు. బోటింగ్ చేస్తున్న యువత వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులకు సంతోషకరమైన ఫోటో మొమెంట్స్ అందించారు. చిన్న చిన్న కుటుంబ బృందాలు బోట్లలో పాటలు పాడుతూ, నదీ తెల్ల వారిపూట సాంత్వనముగా వలసగా మారింది.



# పంట అవశేషాలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మహబూబాబాద్ టౌన్, మే24, ప్రభాతవార్త:**

వ్యవసాయ పనులు పూర్తి అయ్యాక పంట అవశేషాలు కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జిల్లాల కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులతో కలసి మాట్లాడుడగా మహబూబాబాద్ నుండి కలెక్టర్ స్నేహాశబరీష్, ఎస్పీ శబరీష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక మొత్తంలో వరి దిగుబడి వచ్చిందని ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండేవని ప్రస్తుత ప్రభుత్వంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. అదేవిధంగా రైతులు పంట అవశేషాలను కాల్చకుండా రాబోయే 15 నుండి 30రోజుల పాటు అవగాహన కల్పించాలన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వందశాతం పూర్తి అయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వందశాతం పెండింగ్ రైస్ డెలివరి పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్లు నుండి తీసుకొని దాన్యం కేటాయింపు చేయాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంక్షేమ వారోత్సవాలకు సంబందించి మే 25న ఐఎంఎస్ భవనాలు, పోషణ, అంగన్వాడి కార్యక్రమాలు, మే26న ఆర్టీసీ బస్సులు, బాల్య వివాహాల నిరోదం, 27న సోలార్ ప్లాంట్లు, మహిళల భద్రతపై అవగాహన, మే 29న రుణ మేళ, జీవనోపాధి కార్యక్రమాలు, 30న ఉల్లాస్ సత్కారాలు, అంగన్వాడి నమోదు కార్యక్రమాలు దిగ్విజయంగా చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు శాఖల వారిగా వివిధ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని, ఈ నెల 25న జిల్లాలో మంజూరైన వీఓ బిల్డింగ్ మార్కింగ్ పూర్తిచేయాలని, వాటి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలన్నారు. పది రోజుల్లో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల్లో అద్వైతానంద భారతి స్వామీజీ ఘన పూజలు

**దేశం శాంతి కోసం స్వామి వారి ప్రవచనలు**

**మహాదేవపూర్, మే 24, ప్రభాతవార్త**

శంకరాచార్య మహాసంస్థానం స్వామీజీలు కాళేశ్వరానికి ఉత్సాహభరితంగా వచ్చి సరస్వతి నదిలో పవిత్ర స్నానాలు, ఆలయాభిషేకాలు, ప్రజాదరణ ఆశీర్వచనాలు నిర్వహించారు. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలు ఆధ్యాత్మిక అల్వకంలో శాంతిగా కొనసాగుతున్నాయి. శనివారం అద్వైతానంద భారతి స్వామీజీ, శ్రీ శ్రీ అవని శృంగేరి జగద్గురువులు (శంకరాచార్య మహాసంస్థానం) ప్రత్యేక పూజలు, స్నానాలు, అభిషేకాల కోసం కాళేశ్వరాన్ని చేరుకున్నారు. నది పూజలు మరియు మ్యంత్రోచ్చారశివారాధనార్థి జరిగిన ధార్మిక కార్యక్రమంలో స్వామీజీలు సరస్వతి నదిలో పవిత్ర పుష్కర స్నానాలు చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య నదీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామీజీలు దేశ ప్రజలకోసం సుఖ శాంతి, ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు. మంత్రోచ్చారణ, పుష్పార్చనలతో కూడిన ఈ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని నింపెందుకు సహాయపడిందని అభిప్రాయపడ్డారు. అనంతరం స్వామీజీలు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం చేరుకొని ఆలయ అధికారులు, వేద పండితులచే పూర్ణకుంభంతో ఘన స్వాగతం పొందారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి కాళేశ్వర, ముక్తీశ్వర స్వామివారికి మర్యాదర్పించబడింది. పార్వతి అమ్మవారికి, మహా సరస్వతి అమ్మవారికి విశేష హారతులు సమర్పించడం ద్వారా ఆలయ ప్రాంగణం భక్తి గీతాలు, శివ నామస్మరణలతో మారుమోగింది. ఆలయ తఋుఫున ఆశీర్వచన మండలంలో అద్వైతానంద భారతి స్వామీజీకి పండ్లు, శేష వస్త్రాలు సమర్పించి సన్మానించారు.

## అక్రమంగా పశువులు తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

### పశువుల స్వాధీనం,గోశాలకు తరలింపు.

అశ్వాపురం,(ప్రభాతవార్త, మే 24:



మండలం లోని పాములపల్లి నుండి అక్రమంగా పశువులను పాల్వంచకు తరలిస్తున్న వ్యక్తులు అశ్వాపురం పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. ఈ సంఘటనకు సంబంధించి పాల్వంచ రూరల్ పాండురంగాపురం కి చెందిన కుర్ర హనుమాన్,బానోతు సురేష్,భూక్య సాగర్‌అనే ముగ్గురిపై కేసు నమోదు చేసి, అక్రమంగా తరలిస్తున్న పశువులను స్వాధీనం చేసుకుని వాటి సంరక్షణార్థం గోశాలకు తరలించడం జరిగిందని సి ఐ అశోక్ రెడ్డి తెలిపారు. పశువులను రవాణా చేసేటప్పుడు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు,రవాణా పత్రాలు వెంట ఉంచుకోవాలని,అక్రమంగా పశువుల రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం.

పినపాక,(ప్రభాత వార్త,మే 24.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం అయిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో విప్పలగుంపు గ్రామ పరిధిలో పొలాల్లో గడ్డి, చెత్తను కాల్చేందుకు నిప్పు పెట్టడంతో ప్రమాదవశాత్తు గొగ్గల అబ్బాయికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు వెంటనే స్పందించి ఫైర్ ఇంజన్ సమాచారం



ఇవ్వడంతో సిబ్బంది మండల ఆర్పారు. అప్పటికి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఘటన సమయంలో ఇంటిలో ఎవ్వరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. కాని ఇంటిలో ఉన్న నగదు, విలువైన అభరణాలు, ఇంటిలో ఉన్న బోర్ సైతం కాలిపోయాయని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. ఘటన స్థలాన్ని ఎస్ ఐ సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక సర్పంచ్ ఈసాం భవతి, అమరారం సర్పంచ్ కొట్టెం శోభారాణి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ నరసింహ రావు, కాయం శేఖర్ తదితరులు సందర్శించి బాధితులను పరామర్శించారు. కాలిపోయిన విద్యుత్ ఏబీ కేబుల్. ఏ ఈ వేణుగోపాల్. విద్యుత్ యల్టీ ఏబీ కేబుల్ సుమారు మూడు స్థంబాల దూరం వరకు కాలిపోయింది. ఘటనలో సుమారు 50 వేల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ఏఈ వేణుగోపాల్ తెలిపారు. గ్రామాలలో నివాస స్థలాలకు అనుకొని ఉన్న పొలాల్లో గడ్డి, చెత్తను కాల్చేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలని, నిరక్ష్యంగా ఉండవద్దు అని అయన హెచ్చరించారు.

## రేషన్ బియ్యం పట్టివేత

తల్లాడ, మే 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని నారయ్య బంజర్‌లో వ్యాన్‌లో బియ్యం తరలిస్తుండగా గ్రామస్థులు 100 కు కాల్‌చేసి లారీను ఆపగా స్థానిక పోలీస్‌లు వెళ్ళి లారీను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం తెల్లవారుఝామున ఎన్టీఆర్ జిల్లా, జయంతికు చెందిన ఓ వ్యాపారి నిత్యం



రేషన్ బియ్యమే వ్యాపారంగా ఎంచుకుని నెలకు 4, 5 లారీల బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలిస్తుండగా రేషన్‌బియ్యం వ్యాపారుల మధ్య విబేధాల వల్ల తెల్లవారుఝామున లారీలో బియ్యం ఉన్నట్లు గమనించి గ్రామస్థులు పట్టుకుని పోలీస్‌లకు సమాచారమివ్వడంతో పోలీస్‌లు వెళ్ళేసరికి డ్రైవర్ పరారు కాగా అందులో ఉన్న కలకోడిమ కుచెందిన సునీల్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. దాదాపు 100 బస్తాలు కల్లూరు మండలం చంద్రుపట్ల రేషన్ షాప్‌నుండి బియ్యం లారీలో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశంగా మారింది. సంచులను కూడా ఊడదీయకుండానే అదే బియ్యం సంచిని స్మగ్లర్లకు అమ్ముడంతో ఈ గుట్టు రట్టయింది. బియ్యం కల్లూరు మండలం నుండే విచ్చలవిడిగా రేషన్ షాపుల నుండి బ్లాక్ మార్కెట్ కు తరలుతున్నట్లు లారీలో బియ్యాన్ని చూస్తే అర్ధమవుతోంది. ఆదివారం పోలీస్‌లు సివిల్ సప్లై అధికారులకు బియ్యం అప్పగించగా కేసు నమోదు చేశారు.

## అగ్నికి ఆహుతైన పామాయిల్ తోటలు

దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని దురదపాడు, గుండుగులపల్లి, ముకుందాపురం గ్రామాల్లోని పామ్ ఆయిల్ తోటలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ పామ్ ఆయిల్ తోటలు లేత తోటలు కావడంతో అంతర పంటగా మొక్కజొన్న వేశారు. మొక్క జొన్న పంట అనంతరం ఎండిపోయిన చొప్పను భూమిలో కలియ దున్నాలి, కానీ దున్నడానికి అనువుగా లేకపోవడంతో వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గత రెండు రోజుల నుండి హీట్ వేవ్ కారణంగా ఎండలు 44 డిగ్రీలకు పైగా నమోదు అవుతుండడంతో ఎద్దైనా కరెంటు తీగల రాపిడి వల్ల మంటలు అంటుకున్నాయా, లేదా ఎవరైనా కావాలని చేసారా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. దురదపాడు గ్రామానికి చెందిన రైతు కాసాని నాగప్రసాద్ 8 ఎకరాల పామ్ ఆయిల్ తోటలో రెండు సంవత్సరాల వయస్సుగల సుమారు 300 మొక్కలు పూర్తిగా కాలిపోయాయనీ ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ముకుందాపురం గ్రామానికి చెందిన పూచి రమేష్, ఊకె నాగేశ్వరరావు లకు చెందిన పామ్ ఆయిల్ తోటల్లో 40 పామ్ ఆయిల్ మొక్కలు కాలిపోయాయని, ఈ తోటలకు మంటలు అంటుకోగానే గ్రామస్తులు మంటలను ఆర్పివేశారని లేదంటే సుమారు 10 ఎకరాల తోటలకు మంటలు వ్యాపించేవని వాపోయారు.

## దుగినేపల్లిలో అగ్ని ప్రమాదం

.పినపాక,(ప్రభాత వార్త,మే 24.

మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలోని శివాలయం సమీపంలో ఆదివారం తాటి చెట్లకు అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై నీరుతో మంటలు అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు. గాలులు గట్టిగా వీయడంతో మంటలు మరింత వ్యాపించడంతో గ్రామస్తులు అప్రమత్తంగా వ్యవహరించారు. సమాచారం అందుకున్న స్థానిక సర్పంచ్ కిరణ్, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు పరిస్థితిని పరిశీలించారు. ఘటనలో ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం: రెండు ఎకరాల పామాయిల్ తోట దగ్ధం

### గంగారం సబ్ స్టేషన్ లైన్ జంపర్లు తెగిపడటంతో చెలరేగిన మంటలు

### రూ.5 లక్షల మేర నష్టపోయిన పామాయిల్ రైతు

అశ్వారావుపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త:

మండలంలోని గంగారం సబ్ స్టేషన్ నుండి పాపిడిగూడెం గ్రామానికి అడవి మార్గం గుండా వస్తున్న విద్యుత్ లైన్ కారణంగా ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడవిలో ఉన్న ఒక విద్యుత్ స్తంభంపై నుండి ఒక్కసారిగా జంపర్లు తెగిపోయి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ నిప్పురవ్వలు కాస్తా అడవిలోని వెదురు తోటలో పడటంతో వెదురు చెట్లకు దట్టంగా నిప్పంటుకుంది. ఆ మంటలు అంతటితో ఆగకుండా వేగంగా పక్కనే ఉన్న యాగట్టు సమీపంలోని రైతు పొలాలలోకి వ్యాపించాయి. దీంతో రైతు అల వెంకటేశ్వరావుకు చెందిన రెండు ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా కాలి బూడిదైంది. ప్రస్తుతం గెలలు కోతకు వచ్చి, చేతికి డబ్బులు అందేసమయంలో తోట అంతా కళ్లముందే తగలబడిపోవడంతో సదరు రైతుకన్నీరుమున్నీరవుతున్నాడు. ఈ అగ్నిప్రమాదం వల్ల తనకు సుమారు ఐదు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే క్షేత్రస్థాయిపరిశీలన జరిపి, తనను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

**తిరుమలకుంటలో:**

గ్రామానికి ఆనుకొని ఉన్న ఓ పామాయిల్ తోటలో ఆదివారం అగ్నిప్రమాదంసంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలుచెలరేగి తోటంగా ఒక్కసారిగా వ్యాపించి మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులుఅగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలు మరింతవ్యాపించకుండా చర్యలు చేపట్టారు.






## సిపిఎం నాయకుడు పోతనబోయిన పెరుమాళ్ళు గుండెపోటుతో మృతి

నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త:



రాజారాంపేట గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు పోతనబోయిన పెరుమాళ్ళు (62) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. పోతనబోయిన పెరుమాళ్ళ ఆకస్మిక మృతి పట్ల నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, జిల్లా మండల సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండదపు మురళీకృష్ణ, సామాల మల్లికార్జున్ తదితరులు మృతుడు పోతన బోయిన పెరుమాళ్ళు భౌతికకాయంను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు పోతనబోయిన పెరుమాళ్ళు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

నేలకొండపల్లి మే 24 ప్రభాతవార్త :



పైనంపల్లి గ్రామానికి చెందిభీమాల వెంకటేశ్వర్లు (43) అనే వ్యక్తి ఆదివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ సమీపంలో వడదెబ్బకు గురై మృతి చెందాడు.

## చేపల చెరువులో చికెన్ వ్యర్థాలను కలుపుతున్న ఇద్దరి పై కేసు నమోదు

నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త:

కొరట్లగూడెం గ్రామం శివారు ప్రాంతం లోని చేపల చెరువులో చేపల మేత కోసం చికెన్ వ్యర్థాలను కలిపి జల కాలుష్యాన్ని పాల్పడుతున్న సదరు చేపల చెరువు లీజు నిర్వాహకుడు, చేపల మేత బొలెరో వాహనంలో రవాణా చేస్తున్న డ్రైవర్ పై ఆదివారం నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. చేపల చెరువులో చికెన్ వ్యర్థాలను కలిపి జల కాలుష్యం, ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారని కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురి పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వడదెబ్బకు గురై వృద్ధురాలు మృతి

అశ్వారావుపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త:

రోజురోజుకూ ముదురుతున్న ఎండల తీవ్రతకు ఓ వృద్ధురాలు బలైన విషాద ఘటన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణ పరిధిలోని ఫైర్ కాలనీకి చెందిన ఎస్కే షాహిదా (65) అనే వృద్ధురాలు వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అశ్వారావుపేట పరిధిలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తీవ్రమైన ఎండ మరియు వడగాల్పుల తాపానికి ఆమె అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స అందించే లోపే వడదెబ్బ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆమె ప్రాణాలు కోల్పోయారు.

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

.పెనుబల్లి, మే 24, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మల్లారపు వెంకటేశ్వర్లు (48) అనే కూలీ వడదెబ్బకు గురై మృతి చెందాడు. కార్పెంటర్ పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో అస్వస్థత కు గురైన వెంకటేశ్వర్లు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# భద్రాద్రిలో భానుడి ప్రతాపం

**- వడదెబ్బకు ఇద్దరు వృద్ధులు బలి**

**- ఒకే కాలనీలో విషాదం**

**- ఆందోళనలో ప్రజలు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భానుడి ప్రతాపంతో భద్రాచలం పట్టణం నిప్పుల కుంపటిలా మారింది. రోజురోజుకూ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాలుల ధాటికి పట్టణంలో ఒకేరోజు ఇద్దరు వృద్ధులు వడదెబ్బతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర ఆందోళన రేకెత్తించింది. మృతులిద్దరూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన వారు కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

**- ఇంట్లోనే ప్రాణాలు విడిచిన వృద్ధురాలు**

స్థానికుల కథనం ప్రకారం.. సుభాష్ నగర్ కాలనీకి చెందిన మాటూరి సావిత్రి (71) అనే వృద్ధురాలు తీవ్రమైన ఎండల తీవ్రతను తట్టుకోలేక వడదెబ్బకు గురయ్యారు. ఆదివారం ఆమె తన నివాసంలోనే పరిస్థితి విషమించి కన్నుమూశారు. వృద్ధురాలి మరణంతో ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు..**

ఇదే కాలనీకి చెందిన కండె వెంకన్న (42) తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురయ్యారు. అస్వస్థతకు గురైన అతడిని గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం సాయంత్రం వెంకన్న మరణించినట్లు ఆసుపత్రి వర్గాల ద్వారా తెలుస్తోంది.

**- ఆందోళనలో స్థానికులు**


ఒకేరోజు, ఒకే కాలనీలో ఇద్దరు వ్యక్తులు వడదెబ్బతో మరణించడంతో సుభాష్ నగర్ కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పట్టణంలో ఎండల తీవ్రత అసాధారణంగా పెరిగిపోతోందని, అధికార యంత్రాంగం స్పందించి వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

**- అప్రమత్తత అవసరం**

**- డా. రమేష్ చంద్ర**



ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, తగినన్ని మంచి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణాలు, మజ్జిగ వంటివి తరచూ సేవిస్తూ ఉండాలని భద్రాచలం పట్టణ ప్రముఖ వైద్యులు డా. రమేష్ చంద్ర పట్టణ ప్రజలకు సూచించారు.




## గిరి దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- ఐటిడిఏ పిఓ బి. రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త:



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ రక్షణ గోడ ధ్వంసం నిందితులపై చర్యలు తీసుకోవాలి

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ కేంద్రంలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కరువైందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం ఓ గుర్తుతెలియని వాహనం అపస్మారక స్థితిలో, నిర్లక్ష్యంగా దూసుకొచ్చి అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న రక్షణ గోడను బలంగా ఢీకొట్టి ధ్వంసం చేసిందని, ఈ ఘటనను నిరసిస్తూ జేఏసీ నాయకులు ఆదివారం మండుటెండను సైతం లెక్కచేయకుండా విగ్రహం వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. జై భీమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి 24 గంటలు గడుస్తున్నా స్థానిక సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే నిందితులపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముర్ల రమేష్, ఈటె రాజేశ్వరరావు, పలాంటి రాజేశ్వరరావు, భీమపాక పెద్దరాజు, టి.వి, ఇమ్మంది నాగేశ్వరరావు, పేరాల నాగరాజు, ముద్ద పిచ్చయ్య, దాసరి శేఖర్, నాగార్జున, 10వ వార్డు కౌన్సిలర్ నిట్టా రాజు, కేసుపాక వెంకటేశ్వర్లు, సోందే రవికుమార్, కేసుపాక కృష్ణ మరియు ఇతర జేఏసీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గోదావరి నదిహారతి

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం దివ్య క్షేత్రంలోని పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి పరాభవ నామ సంవత్సరం అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం అష్టమి మాసంలోకి ప్రవేశించి భక్తుల సంఖ్యను మరింత పెంచుతుందని పురోహితులు రామవజల రవికుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం అష్టమి రోజు చాలా విశేషమైనదని, అధిక జేష్ఠ మాసం అష్టమి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కూడా చాలా విశిష్టమైనదని ఆయన అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను మరియు అధిక జ్యేష్ఠ మాసం అష్టమి మాసానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే సృష్టింప చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి రామ్ కుమార్, లక్ష్మి దంపతులు ప్రసాదం పంపిణీ చేయడం జరిగినదని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సురేష్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, సత్య ప్రసాద్ శర్మ, కృష్ణ శర్మ, తేజ శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ చార్యులు, స్వచ్ఛంద సంస్థలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో అమానుషం

**- శవాన్ని భుజాలపై మోసుకెళ్లిన వృద్ధుడి కుటుంబ సభ్యులు**

**- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**

**- ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పించకపోవడంపై ఆగ్రహం**



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



మానవత్వం మంటగలిసేలా, చూసేవారి గుండెలు పగిలేలా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యంత హృదయ విదారకమైన సంఘటన చోటుచేసుకుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఓ వృద్ధుడు అనారోగ్యంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే, మరణానంతరం మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు కనీసం ప్రభుత్వం ఉచితంగా అందించే అంబులెన్స్ వాహనాన్ని సైతం ఆసుపత్రి సిబ్బంది కేటాయించలేదు. అధికారులు స్పందించకపోవడంతో, చేసేదేమీ లేక దిక్కుతోచని స్థితిలో ఆ వృద్ధుడి కుటుంబ సభ్యులు శవాన్ని తమ భుజాలపై వేసుకుని రోడ్డుపై నడుచుకుంటూ తీసుకెళ్లారు. ఈ దారుణ దృశ్యాన్ని చూసిన స్థానికులు, బాటసారులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. గతంలో ఇలాంటి అమానుష సంఘటనలు ఇతర రాష్ట్రాల్లో జరిగినప్పుడు వార్తల్లో చూసి అయ్యో అనుకున్నాం.. కానీ ఈరోజు మన కళ్ళ ముందే, మన ప్రాంతంలోనే ఇలాంటి పరిస్థితి రావడం ఈ సమాజానికే సిగ్గుచేటు అని స్థానికులు కన్నీరు పెట్టారు.

**- అధికారుల పర్యవేక్షణ శూన్యం..**

**సిబ్బంది నిర్లక్ష్యం పరాకాష్ట**

జిల్లాలోని ఉన్నతాధికారులు ప్రతివారం ఏదో ఒక రోజు ఆసుపత్రిని తనిఖీ చేస్తూ, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, అన్ని సకల సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రవర్తనలో ఎలాంటి మార్పూ రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్ ఆదేశాలను సైతం ఆసుపత్రి యంత్రాంగం బేఖాతరు చేస్తోందనడానికి ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యానికి కారణమైన ప్రతి ఒక్కరిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ స్పందించి, బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## పరామర్శలో పాల్గొన్న సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు

మహాముత్తారం, మే 24, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన విజ్జగిరి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం తొమ్మిదవ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 25 కిలోల బియ్యం బస్తాను సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, కొండ గొర్ల బాపుఅందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామ్మెని పూజిత కృష్ణంరాజు, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామినేని వెంకటరాజం, వార్డ్ మెంబర్లు జనగాం రాజయ్య, కొండ నితిన్, గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్క బాపు, కొండ రామచంద్రం, యూత్ కాంగ్రెస్ నాయకులు జాడి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

**కాటారంలో ఘనంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు**

**కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్న కాంగ్రెస్ శ్రేణులు...**

కాటారం, మే 24, ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో స్థానిక కాటారం ప్రధానకూడలిలో ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, బాణాసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో, సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంబరాల్లో మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య , కాటారం మండల యూత్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ తో పాటు నాయకులు దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్, సంతోషం దేవేందర్ రెడ్డి, కాటారం టౌన్ అధ్యక్షులు పసుల మొగిలి, ఆత్మకూరి కుమార్ యాదవ్, రాజేంద్ర ప్రసాద్, మహాదేవపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాపు, మలహార్ రావు మండల అధ్యక్షులు బడితల రాజయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వంశవర్ధన్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబట్ పల్లి ఎల్అండ్టీ గెస్ట్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం

**ఎగిసిపడిన మంటలు..!**

**పొలాల్లో దుబ్బలు (వ్యవసాయ వ్యర్థాలు) తగులబెట్టడంతో ప్రమాదం..!?**

**గెస్ట్ హౌస్ వైపు వేగంగా వ్యాపించిన మంటలు...**

**సకాలంలో స్పందించి ప్రాణనష్టం తప్పించిన స్థానికులు, అధికారులు...**

మహాదేవపూర్, మే 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్ పల్లి (మేడిగడ్డ) గ్రామ సమీపంలో గల ప్రసిద్ధ ఎల్అండ్టీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మధ్యాహ్నం సుమారు 3:00 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు గెస్ట్ హౌస్ నలుమూలలా వ్యాపించడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. కాగా సమీప పొలాల్లో రైతులు వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. స్థానికులు మరియు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. అంబట్ పల్లి గ్రామ శివార్లలోని వరి పొలాల్లో పంట కోతల అనంతరం మిగిలిన దుబ్బలు, గడ్డి వంటి వ్యవసాయ వ్యర్థాలను కొందరు రైతులు తగులబెట్టారు. అయితే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, దానికి తోడు ఈదురుగాలులు తోడవడంతో పొలాల్లో రాజుకున్న మంటలు ఒక్కసారిగా అదుపు తప్పాయి. క్షణాల వ్యవధిలోనే ఈ మంటలు పక్కనే ఉన్న ఎల్అండ్టీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలోకి చొరబడ్డాయి. మంటలు గెస్ట్ హౌస్ ఆవరణలోని ఎండిన గడ్డి, చెట్లకు అంటుకుని వేగంగా భవనం వైపు దూసుకువచ్చాయి. దట్టమైన పొగలు, మంటలు ఎగిసిపడటాన్ని గమనించిన గెస్ట్ హౌస్ సిబ్బంది, అక్కడున్న వారు తక్షణమే అప్రమత్తమై భవనం వెలుపలికి పరుగులు తీశారు. దీంతో తృటిలో ఒక పెద్ద ప్రాణనష్టం తప్పినట్లయింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది స్థానికులతో కలిసి మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. గెస్ట్ హౌస్ చుట్టూ మంటలు వ్యాపించకుండా ఉండేందుకు నివారణ చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని కొంత భాగం, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర లీగల్ అప్‌డేట్స్ ఇంకా తెలియాల్సి ఉంది. పొలాల్లో వ్యర్థాలను కాల్చేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల సమీపంలో ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కర్నా ఉమాశంకర్ ఏకగ్రీవ ఎన్నిక

**మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు సూచనలతో నియామకం**

**మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి వెల్లడి**

కాటారం, మే 24, ప్రభాతవార్త



కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అంకుసాపూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కర్నా ఉమశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో అధికారికంగా తెలియజేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ పంచాయతీ ఉప సర్పంచులందరూ కలిసికట్టుగా ఉమాశంకర్ ని తమ ఫోరం అధ్యక్ష అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌరవ దుద్దిళ్ల శ్రీను బాబు సూచనలు, సలహాల మేరకు ఈ నియామకాన్ని అధికారికంగా ఖరారు చేసినట్లు ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ఉప సర్పంచులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కర్నా ఉమాశంకర్ మండలంలో పార్టీ బలోపేతానికి, ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమస్య చిన్నదైనా.. స్పందన పెద్దదే...

**ఒకటో వార్డులో తీరిన తాగునీటి కష్టాలు...!**

కాటారం, మే 24, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో కాటారం గ్రామపంచాయతీ పాలకవర్గం మరోసారి తన వేగాన్ని, నిబద్ధతను చాటుకుంది. కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో ఎదురైన తాగునీటి సమస్యకు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపారు. ఒకటో వార్డుకు చెందిన గడి రమేష్ ఇంటి ముందున్న బోరుబావిలో నీరు అందకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు, బాధితులు వెంటనే గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న సర్పంచ్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సర్పంచ్ ఆదేశాలతో ఒకటో వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి రవి వెంటనే రంగంలోకి దిగారు. యుద్ధప్రాతిపదికన సిబ్బందిని పిలిపించి, బోరుబావి లోపల పాడైపోయిన పైపుల స్థానంలో ఐదు (5) కొత్త పైపులను ఫిటింగ్ చేయించారు. దీంతో బోరుబావి నుండి నీటి సరఫరా పునరుద్ధరించబడింది. తమ సమస్యను చెప్పిన వెంటనే స్పందించి, తాగునీటి ఇబ్బందులను దూరం చేసిన సర్పంచ్ పంతకాని సడవలికి, వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి రవికి వార్డు ప్రజలు, గడి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# గొర్లవీడు లో అగ్ని ప్రమాదం..

**2 ఎకరాల పామాయిల్ తోట అగ్ని కి ఆహుతి..**

భూపాలపల్లి టౌన్, మే 24, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామానికి చెందిన రైతు చెలిమెల రాజయ్యకు చెందిన సుమారు 2 ఎకరాల పామాయిల్, సుబాబు తోట అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో విద్యుత్ మోటార్ వైర్లు, డ్రిప్ పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు చెలరేగడంతో మోటార్ ద్వారా నీటితో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే మోటార్ వైర్లు కాలిపోవడంతో మంటలను అదుపు చేయడం కష్టమైంది. ఈ సందర్భంగా రైతు రాజయ్య మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలుగా ఇంటికంటే ఎక్కువ సమయం తోటలోనే గడుపుతూ పామాయిల్, సుబాబు చెట్లను కంటికి రెప్పలా కాపాడుకున్నానని, అవి అగ్నికి ఆహుతి కావడం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి బాధిత రైతు కు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు..

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక క్రీడా కార్యక్రమాల విజయంపై కలెక్టర్‌కు క్రీడా సంఘాల అభినందనలు

పాల్వంచ, మే 24, ప్రభాతవార్త:

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన క్రీడా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లు (వైవిలు), జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డితో పాటు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కలెక్టర్‌కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాలు విశేష స్పందన పొందాయని వారు పేర్కొన్నారు.




క్రీడల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పించి, యువతకు అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ అవకాశాలు అందించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను క్రీడల రంగంలో మరింత బలోపేతం చేసి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, ప్రముఖులు పాల్గొన్నారు.




## ఆరోగ్యంపై అవగాహన పెంచుతున్న మేయర్ మూడ్ గణేష్

పాల్వంచ, మే 24, ప్రభాతవార్త:





కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ఆదివారం ఉదయం పాల్వంచ పట్టణంలోని సోములగూడం పార్కులో వాకర్స్‌తో కలిసి నడుస్తూ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. యువత ప్రతిరోజూ ఉదయం నడక, వ్యాయామం, ఫిట్‌నెస్ వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని మేయర్ సూచించారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని ఆరోగ్య సంరక్షణకు వెచ్చించాలని కోరారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వ్యక్తిగతంగా, సామాజికంగా మరింత చురుకుగా ఉండగలమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పార్కులో నిర్వహిస్తే ప్రజల్లో ఆరోగ్యంపై మరింత అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ వాకింగ్, వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని మేయర్ మూడ్ గణేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన పొందింది.

## చిన్న వయసులోనే చెస్‌లో ప్రతిభ చాటిన భట్టు జై

పాల్వంచ, మే 24 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి చెస్ పోటీల్లో పాల్వంచకు చెందిన చిన్నారి భట్టు జై ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "భద్రాద్రి కొత్తగూడెం చెస్ ఛాంపియన్‌షిప్-2026" అండర్ 9 విభాగంలో పాల్గొన్న జై నాలుగో స్థానం సాధించి కుటుంబ సభ్యులకు, పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. చిన్న వయసులోనే చెస్‌పై ఆసక్తి, ఏకాగ్రత, తెలివితేటలు, వ్యూహాత్మక ఆలోచనతో పోటీల్లో రాణించిన జైకు త్రీ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా చెస్ ఆర్గనైజర్ గోపీకృష్ణ, స్టేట్ చెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు జ్యోత్స్న అభినందనలు తెలిపారు. ప్రస్తుతం నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న భట్టు జై విజయానికి కోచ్ అన్వర్ అలీ అందించిన శిక్షణ, మార్గదర్శకం ఎంతో దోహదపడిందని తల్లిదండ్రులు చందు భట్టు, ప్రవంతి తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సైతం రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

## పిల్లలకు చిన్ననాటి నుంచే నైతిక విలువలు నేర్పాలి

రుద్రంపూర్, మే 24 ప్రభాతవార్త:

పెద్దలను గౌరవించడం, చెడులకు దూరంగా ఉండేలా వేసవి సెలవుల్లో ధార్మిక,నైతిక విలువలు పెంపొందించేలా కొత్తగూడెం జామ మస్జీద్ నిర్వాహకులు నెల రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు మేయర్ గణేష్. సి.పి.ఐ. కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. నెల రోజుల వేసవి శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో చిన్న నాటి నుంచే దైవ భీతి తో పాటు దేశ భక్తి బీజాలు నాటాలని కోరారు. కులమతాలకు అతీతంగా పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను అందరు ప్రోత్సాహించాలన్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు నేటి విద్యా కేవలం స్వార్థం స్వలాభం కోసమే ఉపయోగపడుతుంది అని , అందులో మంచి మానవతా విలువలు లేకుండా చేస్తుంది అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జామ మస్జిద్ నిర్వాహకులు, ముఖ్యం గా, ముఫ్తీ



మౌలానా యాకూబ్, ఇతర మస్జిద్ ల ఇమామ్ లు నెల రోజుల పాటు పిల్లలకు ఇస్లామీయ బోధనలు నేర్పినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు పరీక్షలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ మౌలానా యాకూబ్, మౌలానా మాస్టర్ జుబేర్ సాబ్, మొద్రస్ ఇఖ్రా కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్, హాఫీజ్ జమీల్, హాఫీజ్ జలీల్, హుసైన్ అలీ, మారూఫ్, అసల్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం.. దర్యాప్తు ప్రారంభం

పాల్వంచ, మే 24,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని బృందావనం ఎదురుగా ఉన్న భార్గవ ఎంటర్‌ప్రైజెస్ షట్టర్ ముందు ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. స్థానికులు మృతదేహాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. మృతుడి గుర్తింపుతో పాటు మరణానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరుల భద్రతకు పెద్దపీట వేయాలి

- ఐక్యతతోనే జర్నలిస్టుల హక్కుల సాధన సాధ్యమవుతుంది
- జర్నలిస్టుల హక్కుల రక్షణకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి
- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు అండగా ఉంటాం
- సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు, బాధ్యతలు అత్యంత కీలకం
- నిష్పక్షపాత వైఖరితోనే జర్నలిజం విలువలు కాపాడబడతాయి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు







కొత్తగూడెం టౌన్, మే 24 ప్రభాతవార్త:

జర్నలిస్టుల హక్కుల రక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో ఘనంగా జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు, బాధ్యతలు అత్యంత కీలకమైనవని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఫోర్త్ ఎస్టేట్‌గా జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర అమోఘమైనదని, క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదుర్కొంటూ సాహసోపేతంగా విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. అయితే ప్రస్తుత తరుణంలో కొన్ని మీడియా యాజమాన్యాల తీరు మారాల్సిన అవసరం ఉందని, రాత్రింబవళ్లు శ్రమించే జర్నలిస్టులకు వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం, వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సుదీర్ఘకాల సమస్య అయిన ఇండ్ల స్థలాల అంశంపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు తాను వ్యక్తిగతంగా, పార్టీ పరంగా పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమాజంలో నిష్పక్షపాత వైఖరితో వార్తలు రాసినప్పుడే జర్నలిజం విలువలు కాపాడబడతాయని, వృత్తిపరమైన బాధ్యతను విస్మరించవద్దని సూచించారు. జర్నలిస్టులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని, అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు.



# నాణ్యత ప్రమాణాలతో పనులు త్వరితగతంగా పూర్తి చేయాలి

**- పట్టణంలో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం**

**- మధిరలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన**

మధిర మే 24 ప్రభాతవార్త :



మధిర పట్టణంలో కోట్ల రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచారు. జిల్లా కలెక్టర్ దివాకర డిఎస్ అదనపు కలెక్టర్ శ్రీజ ఇతర అధికారులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత మధిర మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన ఉపముఖ్యమంత్రి, గోదాములను పరిశీలించారు. నిల్వ సామర్థ్యం, నిర్మాణ ప్రమాణాల గురించి అధికారులతో చర్చించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తో మొక్కజొన్నలు కొనుగోలు వాటి నిల్వలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన యార్డు పరిధిలో ఉన్న గోడౌన్లను నిలువ చేసుకునేందుకు అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరడంతో తక్షణమే జిల్లా కలెక్టర్ కు ఆయన కొనుగోలు చేసిన మొక్కజొన్నలను నిలువ చేసుకునేందుకు గోడౌన్లనువినియోగించుకోవాలని ఆదేశించారు. అక్కడి నుండి వైరా నదిపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలన చేశారు. నది పరివాహక ప్రాంత ప్రజలకు రక్షణగా చేపట్టిన ఈ ప్రాజెక్టును ఆయన దగ్గరుండి పర్యవేక్షి ంచారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని భూములు కోల్పోయే రైతులకు పరిహారాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం



నిర్దేశించిన ప్రమాణాల మేరకే నిర్మాణ సామాగ్రిని వాడాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. వర్షాకాలం ప్రారంభమై వరదలు సంభవించక ముందేజూలై నెల ముగిసేలోపు రిటైనింగ్ వాల్‌కు సంబంధించిన పునాది పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్కడినుండి అత్యున్నత సౌకర్యాలతో నిర్మిస్తున్న మోడల్ మహాప్రస్థానం (వైకుంఠధామం) పనులను పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన పట్టణంలోని ఎస్సీ కాలనీలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ పనుల వల్ల స్థానిక ప్రజలకు, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి రోడ్లను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో పనులు మందకోడిగా జరగడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన పరిరక్షణ అధికారిగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశిస్తూ త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆరిగెల సంపత్ కుమార్ , డి ఈ నవీన్ తాసిల్దార్ రాళ్లబండి రాంబాబుఅధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ పరిధిలో పారు పల్లి విజయకుమార్, తలుపులు వెంకటేశ్వర్లు, ముఖ్య నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కర్నాటి రామారావు మిర్యాల రమణ గుప్తా చిట్టి బాబు పలువురు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు నల్లమల

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు**

మధిర మే 24 ప్రభాతవార్త:

కార్మిక,కర్షక,పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత నల్లమల గిరి ప్రసాద్ అని నాయకులు నివాళులర్పించారు. ఆదివారం దివంగత గిరి ప్రసాద్ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామం తొండల గోపవరం గ్రామంలో నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన జిల్లాకు చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్తి చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేశారన్నారు. ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడన్నారు. ఆయా ప్రాంతాల్లో దళాలు జరిపిన దాడుల్లో గిరి ప్రసాద్ నాయకత్వం వహించిన గొప్ప ఆదర్శ



నాయకుడు అని, సీపీఐ పార్టీ రాష్ట్ర ,జాతీయ ఉప కార్యదర్శి గా, యంయల్ఎ, యంపీగా ప్రజలకు సేవలను అందించారు అని ఆయన కొనియాడినారు. అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్ ఏ రహీం, బోనకల్ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, కొండూరి నాగేశ్వరావు, తొండలగోపారం గ్రామపెద్దలు వాసిరెడ్డి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలకు జనజీవనం అస్తవ్యస్తం

**- మధ్యాహ్నం వేళ కర్ఫ్యూను తలపిస్తున్న రహదారులు**

**బోనకల్, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. భానుడి భగభగలకు ప్రజలు ఉ క్కిరిబిక్కిరి అవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతుండటంతో మధ్యాహ్నం వేళ రహదారులు నిర్మానుష్యంగా మారి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా అధిక ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రభుత్వం జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు



తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

**- కొత్తగూడెం తరలించిన పోలీసులు**

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలం మల్లీ బంజర గ్రామానికి చెందిన ఇస్లావత్ సిరి భార్య మంగి దంపతులకు తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ మండలం మంగ్లీ బంజర గ్రామానికి చెందిన ఇస్లావత్ సిరి భార్య మంగి అనే దంపతులు తన మోటార్ సైకిల్ పై జూలూరుపాడు వెళ్లి పనులు ముగించుకొని మంగ్లీ బంజర్ వస్తున్న క్రమంలో జూలూరుపాడు మండలం అనంతారం గ్రామం వద్ద సిరి మోటార్ సైకిల్ ఎదురుగా వస్తున్న మరో మోటార్ సైకిల్ ఎదురెదురు ఢీకొన్న ఘటనలో సిరి తలకు తీవ్రమైన గాయం కావడంతో రక్తపు మడుగులు కొనవుకూరితో కొట్టుకుంటుండగా భార్య మంగి కాలు విరిగి ఘటన స్థలంలోనే ఆర్తనాదాలు చేస్తుండగా అటుగా వస్తున్న కొందరు కుటుంబ సభ్యులకు మరియు 108 తో పాటు జూలూరుపాడు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువురిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇద్దరు పరిస్థితి విషమంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు.








# పంటచేలల్లో.. అగ్ని కీలలు

**- పంట వ్యర్థాలు కాల్చే నేపథ్యంలో ఆహుతౌతున్న వ్యవసాయ పనిముట్లు, మోటార్లు**

**- ఆందోళన చెందుతున్న రైతులు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఒకరిద్దరు రైతులు చేస్తున్న తప్పిదం కారణంగా పదుల సంఖ్యలో రైతులు నష్టపోతున్నారు. ఓ వైపు అత్యధికంగా నమోదౌతున్న ఉష్ణోగ్రతల నేపధ్యంలో మరోవైపు వ్యర్థాలకు నిప్పు అనేక మంది రైతుల పాలిట శాపంగా పరిణమించింది. రెండు రోజులక్రితం చంద్రుగొండలోని ఓ రైతు తన భూమిలో ఉన్న చెత్తచెదారానికి నిప్పు పెట్టి వెళ్ళిపోయాడు. అది కాస్త కాలుకుంటు ఇతర రైతుల పంటపొలాల్లో పడింది. దీంతో షమీహుసేన్ అనే రైతు ఫెన్సింగ్, మరోరైతు రహిమాన్ బోరుబావికి అనుసంధానంగా ఉన్న గోదావరి పైప్లాన్ కాలి బూడిదైయ్యాయి. తాజాగా అదే ఏరియాలో శనివారం రాత్రి సమీప ప్రాంతంలో గుర్తుతెలియని రైతు వ్యర్థాలకు నిప్పు పెట్టాడు. మంటలు చుట్టూ ప్రక్కల వ్యాపించి సురేష్ అనే రైతుకు చెందిన ఇంజన్ పైప్లైన్ కాలిపోయాయి సుమారు 40 వేలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు రైతు ఆవేదన వ్యక్తం చేసినాడు వ్యవసాయ వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చు ని ప్రభుత్వం పథకాన్ని రూపొందించినప్పటికీ క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చకపోవడం గమనహార్థం వ్యర్థాలకు లిప్పుపెట్టే అంశంలో ప్రధానంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు అండగా ఉంటాం

- యాజమాన్యాల తీరు మారాలి, శ్రమకు తగ్గ ప్రతిఫలం అందించాలి
- నిష్పక్షపాత వైఖరితోనే జర్నలిజం విలువలు కాపాడబడతాయి
- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం, మే 24 ప్రభాతవార్త: జర్నలిస్టుల హక్కుల రక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో ఘనంగా జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు, బాధ్యతలు అత్యంత కీలకమైనవని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఫోర్త్ ఎస్టేట్‌గా జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర అమోఘమైనదని, క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదుర్కొంటూ సాహసోపేతంగా విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. అయితే ప్రస్తుత తరుణంలో కొన్ని మీడియా యాజమాన్యాల తీరు మారాల్సిన అవసరం ఉందని, రాత్రింబవళ్లు శ్రమించే జర్నలిస్టులకు వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం, వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సుదీర్ఘకాల సమస్య అయిన ఇండ్ల స్థలాల అంశంపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు తాను వ్యక్తిగతంగా, పార్టీ పరంగా పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి హెల్త్ కార్డు, ఇండ్ల స్థలాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమాజంలో నిష్పక్షపాత వైఖరితో వార్తలు రాసినప్పుడే జర్నలిజం విలువలు కాపాడబడతాయని, వృత్తిపరమైన బాధ్యతను విస్మరించవద్దని సూచించారు. జర్నలిస్టులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని, అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు.

# భూపోరాటాల యోధుడు నల్లమల గిరిప్రసాద్

- పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ధీశాలి
- నేటి తరం కమ్యూనిస్టులకు ఆయన జీవితం ఒక దిక్సూచి
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్, మే 24 ప్రభాతవార్త: భూపోరాటాల యోధుడు నల్లమల గిరిప్రసాద్ అని, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతిని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో గిరిప్రసాద్ పోషించిన పాత్ర అజరామరమైనదన్నారు. తన ఉన్నత విద్యను, ఆస్తులను వదిలి సమాజ శ్రేయస్సు కోసం, పేద ప్రజల భూమి హక్కుల కోసం లక్షలాది ఎకరాలను పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తూ ఎనలేని అభివృద్ధిని సాధించారని, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి అని కొనియాడారు. పోలీసుల కాల్పుల్లో ఆయన ఒంటిపై పడిన మచ్చ మినహా ఎలాంటి మచ్చ లేని కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. ప్రస్తుత తరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, నాయకులు మాతంగి లింగయ్య, పి సత్యనారాయణ చారి, షాహీన్, క్రైసర్, జలీల్, మిర్యాల రాము, చోటు షరీఫ్, బాజోజు రవి, సోమయ్య, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బి.ఎం.ఎస్. నిరంతర పోరాట ఫలితం

- బొగ్గు గని పెన్షనర్లకు భారీ ఊరట

కొత్తగూడెం టౌన్, మే 24 ప్రభాతవార్త:



బొగ్గు గనులలో సేవలందించి పదవీ విరమణ పొందిన లేదా స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ విషయంలో ఎంతోకాలంగా కొనసాగుతున్న అన్యాయానికి ముగింపు పలుకుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బి.ఎం.ఎస్.) నాయకులు పులి రాజారెడ్డి (అడ్వైజర్), మండ రమాకాంత్ (ప్రధాన కార్యదర్శి) పేర్కొన్నారు. ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్-1971 (ఎఫ్‌పిఎస్1971) కింద అనేక మంది పెన్షనర్లు కనీస పెన్షన్ రూ.1,000 పొందుతున్నప్పటికీ, కొంతమంది వీఆర్ఎస్ ఉద్యోగులు మరియు వితంతువులకు మాత్రం ఈ కనీస పెన్షన్ వర్తించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్య బొగ్గు గనుల పర్యటనల సందర్భంగా పెన్షనర్ల ద్వారా దృష్టికి రావడంతో, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారు. గత సంవత్సరం నిర్వహించిన జాతీయ పెన్షనర్స్ సమావేశంలో ఈ సమస్యను ప్రతిపాదించి ఆమోదింపజేయడంతో పాటు, అనంతరం జరిగిన బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశాల్లో కూడా నిరంతరంగా ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పట్టుదలతో చేసిన కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం జీఎస్ఆర్ 370(ఈ), తేదీ 15052026 ద్వారా ఎఫ్‌పిఎస్1971 సభ్యులందరికీ కనీస పెన్షన్ రూ.1,000 చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో బొగ్గు గనులలో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికుల వితంతువులు సహా అర్హులైన అన్ని కుటుంబాలకు 08032024 నుండి కనీస పెన్షన్ వర్తించనుండగా, గత 24 నెలల బకాయిలు (ఎరియర్స్) కూడా చెల్లించబడనున్నాయి. దీని ద్వారా వేలాది పెన్షనర్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగనుందని నాయకులు పేర్కొన్నారు. వితంతు పెన్షన్‌దారులకు న్యాయం జరిగేలా అహర్నిశలు శ్రమించి, ఈ చారిత్రాత్మక నిర్ణయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కొత్తకాపు లక్ష్మారెడ్డి కి సింగరేణి పెన్షనర్లు, వితంతు పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అధికసంఖ్యలో పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

- ఈ నెల 28న సీల్డ్ టెండర్‌కం బహిరంగ వేలం నిర్వహణ



పాల్వంచ, మే 24, ప్రభాతవార్త: పాల్వంచ మండలంలోని కేశవాపురంజగన్నాథపురం గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ కోరికలు నెరవేర్చాలని ప్రార్థించారు. దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాల సమర్పణ, ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించి భక్తులు అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాదం, తాగునీటి సదుపాయాలు తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా, ఈ నెల 28వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి దేవస్థానానికి చెందిన రెండు ఏసీ ఫంక్షన్ హాళ్లు, కొత్త కాంప్లెక్స్‌లోని షాపులు నెం.1, 2, 8, పాత కాంప్లెక్స్‌లోని షాపులు నెం.1, 2, తలనీలాలు, కొబ్బరిచిప్పలు సేకరణ హక్కులు, పూలుపూలదండల విక్రయ హక్కులు, ఫోటోగ్రఫీ లీజు హక్కులు, అలాగే దేవస్థానం తరపున సేకరించిన 4,500 చీరల అమ్మకానికి సీల్డ్ టెండర్‌కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలను దేవస్థాన కార్యాలయంలో తెలుసుకోవచ్చని, భక్తులు మరియు ఆసక్తిగల వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రకృతి సేవలతో ప్రశంసలు అందుకున్న చిన్నారి నైనిక రజువా



కొత్తగూడెం టౌన్, మే 24 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియూడబ్ల్యూజే (ఐజేయు) 3వ మహాసభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి కే. రామ్నారాయణకు ప్రకృతి హరిత దీక్షకురాలు చిన్నారి నైనిక రజువా మొక్కలను అందజేశారు. ప్రకృతి పరిరక్షణ కోసం సేవలు చేస్తున్న చిన్నారి నైనికను విరహత్ అలీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు వెంకటరావు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ బీవీ రమణారెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# భోజనం పార్సిల్‌లో గాజు పెంకులు.. రుచి మెస్ ముందు ఆందోళన




పాల్వంచ, మే 24, ప్రభాతవార్త: పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న రుచి మెస్ ముందు శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెస్ నుంచి తీసుకున్న భోజనం పార్సిల్‌లో గాజు పెంకులు వచ్చాయని ఆరోపిస్తూ బాధితులు ఆందోళనకు దిగారు. "ఈ భోజనం తిని ప్రాణాలకు ప్రమాదం జరిగి ఉంటే మా కుటుంబ పరిస్థితి ఏమిటి?" అంటూ బాధితులు మెస్ నిర్వాహకులను ప్రశ్నించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ చేపట్టి ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

# రెక్కాడితే కానీ డొక్కడని జీవితం...

- పెద్ద సహాయం కోసం ఆరు కళ్లు ఎదురు చూపు
- కరుణ చూపని విధి
- వాళ్ళు ఎదురు చూస్తున్న కరుణామయుడు ఎవరో

**ఖమ్మం అర్బన్, మే 24(ప్రభాతవార్త):**
రెక్కాడితే గానీ డొక్కాడని బతుకు ఆమెది. ఒకపక్క భర్త లేని లోటు, మరోపక్క ఇద్దరు ఎదిగిన పిల్లల బాధ్యత. రోజువారీ కూలి పని చేస్తూ, వచ్చే ఆ కాస్తో కూస్తో పైసలతోనే ఆ తల్లి తన కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. కష్టాలు ఎన్ని ఉన్నా... పిల్లలిద్దరూ కళ్లముందే తిరుగుతుంటే ఆ తల్లి తన అలసటను మరిచిపోయేది.కానీ, విధి ఆమెపై అస్సలు కరుణ చూపించలేదు. ఆమె 26 ఏళ్ల కూతురు అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళ్తే, అక్కడ డాక్టర్లు చెప్పిన మాటలు ఆ తల్లి గుండెను పిండేసాయి. రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని, వెంటనే వైద్యం అందించకపోతే ప్రాణాలకే ప్రమాదమని తేల్చి చెప్పారు.కన్నీటి సుడిగుండంలో ఒక తల్లిరోజువారీ కూలి పనుల ద్వారా వచ్చే వందల రూపాయలతో ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న ఆ కుటుంబానికి, కిడ్నీ చికిత్సకు అయ్యే లక్షల రూపాయల ఖర్చు ఒక ఊహించని పెద్ద కొండలా ముందు నిలిచింది. ఉన్న ఒక్కగానొక్క ఆధారం రోజువారీ కూలి పని మాత్రమే. చేతిలో పైసా పొదుపు లేదు. డయాలసిస్, మందులు, మరియు కిడ్నీ మార్పిడి కోసం అయ్యే ఖర్చు వారి తాహతుకు మించింది. "నా ప్రాణాన్ని అడ్డంగా పెట్టి అయినా నా బిడ్డను బతికించుకుంటా... కానీ ఈ ఆసుపత్రి ఖర్చులకి డబ్బులు ఎక్కడి నుంచి తేవాలి? అంటూ ఆ తల్లి రోదిస్తున్న తీరు కలచివేస్తోంది.నిరీక్షణ... ఒక చిన్న సహాయం కోసంఇరవై ఆరేళ్ల నిండు నూరేళ్ల



జీవితం కళ్ల ముందే కరిగిపోతుంటే, ఆ తల్లి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది. అప్పు పుట్టే దారి లేదు, అమ్ముకోవడానికి ఆస్తి లేదు. ఇప్పుడు ఆ కుటుంబం కేవలం దాతల సాయం కోసం, దేవుడి లాంటి ఎవరైనా స్పందించి ఆదుకుంటారేమోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తోంది. ప్రభుత్వ పథకాలు లేదా దాతృత్వంగాల వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలు సకాలంలో స్పందిస్తే ఆ తల్లి గూడు చెదరకుండా ఒక యువతి ప్రాణం నిలబడుతుంది....ఆ తల్లి నమ్మకం వమ్ము కాకూడదని ఆశిద్దాం..




# గ్రంధాలయ చైర్మన్‌కు శెట్టి అభినందనలు

**ఖమ్మం అర్బన్, మే 24(ప్రభాతవార్త):**
ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఎండీ ఖాదర్ బాబా నేడు బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగ తెలంగాణా రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించి అభినందన తెలియజేశారు.



# వడ దెబ్బకు ప్రయాణికుడు మృతి

**ఖమ్మం అర్బన్, మే 24(ప్రభాతవార్త):**
వడ దెబ్బ కు ప్రయాణికుడు మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరంలో చోటుచేసుకుంది. వివరలలోకి వెళితే ఒకటో పట్టణ పోలీస్ పరిధిలోని ఖమ్మం పాత బస్టాండ్ ఒకటో ప్లాట్ఫారం దగ్గర గద్దె మీద రాత్రిపూట పడుకొని మృతి చెందినాడు మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు వడదెబ్బకు మృతి చెందినట్లుగా భావించడం జరిగినది బస్ టికెట్ మాత్రం డోర్నకల్ నుండి ఖమ్మంకి ఉన్నది ఇట్టి మృతదేహం గురించి డైలేందేడ్ కాల్ ద్వారా వన్ టౌన్ పోలీస్ వారు మృతుడి వద్దకు చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించుట కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ వెంటనే చేరుకొని మృతదేహాన్ని పోలీసులు బస్టాండ్ అధికారుల సమక్షంలో పరిశీలించి తదుపరి




మృతదేహాన్ని పోలీసుల సమక్షంలో మార్చురికి తరలించి భద్రపరచారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ ఇంధన ధరల నియంత్రణ మోదీ ప్రభుత్వ ఘనతే...

- కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు...
- ధాన్యం, మొక్కజొన్న రైతులపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్...
- రూ.10 లక్షల కోట్ల కేంద్ర నిధులపై కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు...
- ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరేయండి...
- ఖమ్మంలో మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నరపురాజు రామచంద్ర రావు

**ఖమ్మం,మే 24, ప్రభాతవార్త:**
అంతర్జాతీయంగా చమురు సంక్షోభం వెంటాడుతున్నా దేశంలో ఇంధన ధరలను అదుపులో ఉంచిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్‌దేనని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణను వంతులవారీగా కొల్లగొడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, కాళేశ్వరం సీబీఐ విచారణ పేరుతో ఈ రెండు పార్టీలు చీకటి ఒప్పందాలకు తెరలేపాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు అధ్యక్షతన జరిగిన జరిగిన ప్రశిక్షణ తరగతుల అనంతరం. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రం తెలంగాణకు రూ.10 లక్షల కోట్ల నిధులిచ్చినా కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తోందని, రైతాంగ సంక్షోభాన్ని పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇరాన్‌అమెరికా ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా ప్రపంచ చమురు మార్కెట్ తీవ్ర ఒత్తిడికి గురైందని ఆయన పేర్కొన్నారు. భారతదేశ అవసరాలకు కేవలం 10 శాతం మాత్రమే సొంతంగా క్రూడ్ ఆయిల్ లభిస్తోందని, మిగిలిన 90 శాతానికి ఇతర దేశాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉందని వివరించారు. అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగినప్పటికీ, యూరప్ దేశాల్లో 15 నుండి 26 శాతం, ఐర్లాండ్‌లో 28 శాతం, చివరికి పాకిస్థాన్‌లో 54 శాతం వరకు ఇంధన ధరలు పెరిగినా, భారత్‌లో మాత్రం కేవలం రూ.3 మేరకే పెంపు జరిగిందని గుర్తుచేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుచూపునకు, వ్యూహాత్మక ఇంధన భద్రతకు నిదర్శనమని కొనియాడారు. అయితే దేశంలో స్వల్పంగా ధరలు పెరగడాన్ని సాకుగా చూపుతూ కాంగ్రెస్, ఇండీ కూటమి, బీఆర్ఎస్ పార్టీలు బాధ్యతారహితంగా రాజకీయ లాభాల కోసం ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని మండిపారు. గత యూపీఏ ప్రభుత్వం ఆయిల్ బాండ్ల పేరిట చేసిన లక్షల కోట్ల అప్పుల భారాన్ని భవిష్యత్తు తరాలపై నెట్టివేసిందని,



ఆ ఆర్థిక దుర్వినియోగాన్ని దేశం ఇప్పటికీ భరిస్తోందని ఆరోపించారు.తెలంగాణ రాజకీయాలపై విరుచుకుపడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గత పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, ఇవి సమాజాన్ని వంతులవారీగా కొల్లగొడుతున్న దొంగల ముఠాలుగా మారాయని రామచంద్రరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని నిలువునా దోచుకుంటే, ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆ లోటును భర్తీ చేస్తూ ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా కొల్లగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద అవినీతి కుంభకోణమైన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న సీబీఐ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. పూర్తి స్థాయి విచారణ జరపకుండా, కేవలం కొన్ని చిన్నపాటి సాంకేతిక విషయాలను మాత్రమే సీబీఐకి అప్పగించి అసలు దోషులను, బీఆర్ఎస్ పెద్దలను రక్షి ంచే ప్రయత్నం చేస్తోందని, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్య ఉన్న చీకటి ఒప్పందాలకు ఈ తూతూమంత్రపు విచారణే నిదర్శనమని కుండబద్దలు కొట్టారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్న కాంగ్రెస్ పాలకులకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు సుమారు రూ.10 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని, పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వ్యవసాయ రంగం, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభంపై ఆయన అత్యంత ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవకపోవడం వల్ల వరి, మొక్కజొన్న పండించిన అన్నదాతలు ఐకేపీ కేంద్రాల వద్ద వారాల తరబడి కన్నీరు పెడుతూ పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లు యజమానులు, ఐకేపీ నిర్వాహకులు తేమ, తాలు పేరుతో క్వింటాళ్లకు కిలోల కొద్దీ అక్రమ తరుగు తీస్తూ దోచుకుంటున్నా పాలకులు కంటినిండా నిద్రపోతున్నారని విమర్శించారు. దళారుల చేతుల్లో మొక్కజొన్న రైతులు విలవిలలాడుతున్నా ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదని, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడం వల్లే ఆయిల్ పామ్, వరి, పత్తి పంటలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. తక్షణమే పూర్తి స్థాయిలో రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసి, ప్రతి గింజనూ మద్దతు ధరతో సేకరించాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తే కేంద్రం నుండి ప్రత్యేకంగా వేల కోట్ల నిధులు తెచ్చి జిల్లా రూపురేఖలు మారుస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తామని భరోసా ఇస్తూ ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రబరి మహిపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, సన్నీ ఉదయ ప్రతాప్,వాకధాని పుల్లారావు, నంబురి రామలింగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వర్లు, సారగుల అమరనాథ్, రుద్ర ప్రదీప్, మందడపు సుబ్బారావు, ఖమ్మం కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, శీలం పాపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, పమ్మి అనిత, రజిని రెడ్డి, వీరవెల్లి రాజేష్, రవి గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పించడంపైనే దృష్టి

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 24:**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. అయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో లోని కమలాపురం గ్రామం లో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. ముఖ్యంగా కమలాపురం గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రజా సంక్షేమ పాలనలో భాగంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే స్పందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ ఏఈ పావని, మున్సిపల్ డీఈ శ్రీనివాస్, అనిల్ , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## భరోసా ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 24:**

మణుగూరు మండలం లోని కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలో భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆశా వర్కర్లకు, బీఎల్వో లకు గొడుగుల పంపిణీ చేశారు.ఎండ తీవ్రత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు, బీఎల్ఓ లకు సొసైటీ ప్రతినిధులు ఉచితంగా గొడుగులను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూనవరం గ్రామ సర్పంచ్ ఏనిక శ్వేత, సేఫ్టీ ఆఫీసర్ వరుణ్,భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ అమీనుద్దీన్, బూర్గుల స్వరూపారాణి, ఉప సర్పంచ్ బన్ను, వార్డు మెంబర్లు లీల, ఉపేందర్, యాకూబ్, రవి, జహీర్, పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, బీఎల్ఓలు భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మణుగూరులో ఘనంగా టీ ఆర్ఎస్ జెండా పండుగ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 24:**

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ నాయకులు పవన్ నాయక్ ప్రతాప్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శివ కృష్ణ, కార్తీక్ ,జీవన్ చందులాల్ ,మోబిన్ ,చింటూ, వినోద్ చింటూ ప్రణయ్ ,ఉదయ్, నీరజ్, ఓంకార్ ,సాయి , ఆరిఫ్ అభిరామ్ , ప్రవీణ్ ,శివమణి, రఘు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 24:**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులు మోదెం హేమలత, గుమ్మల నాగమణి ల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మోదెం హేమలత, గుమ్మల నాగమణి, హౌసింగ్ ఏ ఈ పావని, మున్సిపల్ డిఈ శ్రీనివాస్, అనిల్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వాపురం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన

**- ఇందిరమ్మ ఇళ్లుల గృహప్రవేశ కార్యక్రమం**

**- త్రాగు నీటి హ్యాండ్ బోర్ల ప్రారంభం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 24:**





పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం అశ్వాపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అశ్వాపురం మండలంలోని జగ్గారం, గొంది గూడెం గ్రామపంచాయతీ లలో ఇందిరమ్మ ఇళ్లు ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపడుతుందని, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించటమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాల సొంత ఇంటి కల సాకారం అవుతుందని వారు అన్నారు. అనంతరం పలు పంచాయతీలలో తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన హ్యాండ్ బోర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్య ప్రకాష్,ఎంపిడిఓ ముత్యాలరావు,హౌసింగ్ ఏఈ ఉదయ కుమార్,ఓరుగంటి రమేష్ బాబు, ఊస అనిల్ కుమార్, మాదినేని రాంబాబు, బురెడ్డి వెంకటరెడ్డి సర్పంచులు ఎనిక ఉషారాణి జిమ్మా ఝాన్సీ ఉపసర్పంచ్ శీలం సంజీవరెడ్డి,తూము వీర రాఘవులు ఆవుల రవి, బారాజు సంపత్,చుంచు ఏకాంబరం,మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గొల్లపల్లి నరేష్,ఆవుల వెంకన్న,భూక్యా శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మలచెరువు తూముల షట్టర్ లు మరమ్మతు లు చేయాలి.

**- తెలంగాణ రైతు సంఘం డిమాండ్.**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 24;**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుప్రసిద్ధ కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువు శతాబ్దాల కాలంగా వరి పంటకు కేంద్ర బిందువుగా సాగునీటి వనరుగా ఉన్న చెరువుకు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని స్థానిక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.దీనికి కారణం అధికారుల నిరక్ష్యం, గత రెండు సంవత్సరాలుగా చెరువుకు ఉన్న పెద్ద తూము చిన్న తూముల వద్ద సంక్లిష్ట సమస్యల వలన ఈ ప్రాంత రైతాంగం పలు అవస్థలు పడుతూ కాలం వెళ్ళదిస్తున్నారు.ప్రతి సంవత్సరం నీటి సామర్థ్యం 24 అడుగులు దాటి నిండుకుండలా మారి తూముల పై నుండి అలుగు పోస్తూ చెరువు చుట్టూ ఉన్న కట్టలు దెబ్బతింటాయేమోనని ప్రజలు భయపడుతూ చెరువులు రక్షించుకుంటూ వస్తున్నారు.పెద్ద తూము,చిన్న తూము షట్టర్లు గత రెండు సంవత్సరాలుగా అంటే స్ట్రక్ అయి కదలిక లేక పోవడం నీరు వదలాలన్నా,ఆపాలన్నా, షట్టర్ లు కదలక స్థానిక రైతాంగానికి నీరు ఇవ్వాలన్నా పలు ఇబ్బందులవుతున్న పరిస్థితి ఏర్పడింది.ఈ స్థితిలో ఉన్న చెరువు తూములని సిపిఎం పార్టీ అనుబంధ తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ ఆదివారం రోజున స్థానిక ప్రజానికం తరఫున రైతుల తరఫున సందర్శించి తుమ్మల చెరువు వద్ద ఉన్న ప్రస్తుత పరిస్థితులను అంచనా వేసి వెంటనే షట్టర్ లు రిపేర్ చేయని యెడల రైతులు నష్టపోవాల్సి వస్తుందని,వర్షాకాలం ప్రారంభమైతే రిపేర్లు చేయడం కష్టంగా మారి రైతులు ఇబ్బందులు పడతారని, ఇరిగేషన్ అధికారులు స్పందించి రెండు తూముల ను రిపేర్ చేయించి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పంటలకు నీరు అందించాలని,ఆర్ అండ్ బి రోడ్డు నుంచి తుమ్మలచెరువు వరకు బిటి రోడ్డు సౌకర్యం కల్పించాలని,అలాగే ఇరిగేషన్ అధికారులు చెరువుకు ఉన్నటువంటి అనుబంధ పంట కాలువలను పూడికలు తీయించి రిపేర్లు చేయించాలని తెలంగాణ రైతు సంఘం అశ్వాపురం మండల కమిటీ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లో అశ్వాపురం మండల రైతు సంఘం అధ్యక్షులు బద్దం సంబిరెడ్డి,మండల కమిటీ సభ్యులు మంగి వెంకటరమణ,ఆవుల సుధాకర్,పినికేసి సుధాకర్ రెడ్డి,స్వర్గం వీరరాఘవులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దండి రాములు తదితరులు పాల్గొన్నారు.

**- షట్టర్ల మరమ్మతుల ప్రక్రియ ప్రారంభించాం**

**- ఇరిగేషన్ డిఈ రమేష్**

తుమ్మలచెరువు తూముల మరమత్తుల కార్యక్రమాలు చేపట్టామని, త్వరలోనే వాటిని పూర్తి చేస్తామని, మణుగూరుకు చెందిన చాతుర్య ఇంజనీరింగ్ కంపెనీవారు సదరు తూములకు సంబంధించిన మరమ్మత్తులు నిర్వహిస్తున్నారని ఇరిగేషన్ డిఈ రమేష్ తెలిపారు.

## జర్నలిస్టులపై భౌతిక దాడులను తీవ్రంగా ఖండించిన సిపిఎం, టిడిపి సిపిఐ పార్టీలు

**బోనకల్, ప్రభాతవార్త:**

మండలంలో పలువురు మీడియా ప్రతినిధులపై అరాచక వాదుల భౌతిక దాడులను టిడిపి సిపిఐ తీవ్రంగా ఖండించాయి. మండల పరిధిలోనే చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన పిల్లి రాహుల్ పాకాల పాటి మోహన్రాయ్ లపై మీడియా ప్రతినిధులు కథనాలు రాశారనే కక్షతో మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులకు దిగటాన్ని సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ . సిపిఐ మండల కార్యదర్శి ఎంగల ఆనందరావు, టిడిపి మండల

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**- ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలి**

**- విద్యార్థులందరికీ న్యాయమైనను విద్యను తెలంగాణ ప్రభుత్వం అందించాలి**




**ఖమ్మం విద్యా విభాగం మే 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, కట్టుదిట్టంగా, ప్రభుత్వం సూటిగా అమలు చేయాలని ఆదివారం ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు, పి ఓ డబ్ల్యూ సంఘాలు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ చట్టాన్ని రూపొందించాలని. ఫీజులను విచ్చలు విడిగా దోపిడీకి పాలు పడుతున్న ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు చేపట్టాలని.. తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి సమానమైన విద్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వైపుగా కృషి చేయాలని. విద్యను వ్యాపార వైపుగా మలుపుతున్న విద్యాసంస్థలపై ప్రభుత్వ నిగా పెట్టి ఫీజుల నియంత్ర చట్టాన్ని పూర్తిగా వారిపై అమలు చేయాలని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థులకు, వారి చదువులకు ఎటువంటి సమస్యలు లేకుండా వాళ్ల చదువులు సాగుతాయని అన్నారు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజులను నియంత్రిస్తూ ఒక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు, పి ఓ డబ్ల్యూ సంఘాలు ఖమ్మం నగరంలో ఉన్న నూతన బస్టాండ్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సామాజిక ప్రజలందరినీ మద్దతు కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, జిల్లా నాయకులు సురేష్, మురళీకృష్ణ, హరి, విష్ణు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ బెల్స్ లో వేసవి శిక్షణ శిబిరం ముగింపు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
కరీంనగర్ హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గత నెల 27న ప్రారంభమైన ఈ శిబిరంలో కరాటే, అబాకస్, హ్యాండ్‌రైటింగ్, డాన్స్, ట్రెడిషనల్ గేమ్స్, రోబోటిక్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్ విద్యా, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు.ప్రత్యేకంగా పదో తరగతి విద్యార్థులకు గణితము, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాలలో ఫండమెంటల్స్ పై ప్రత్యేక శిక్షణ అందించారు. వేసవి శిక్షణతో పాటు ఆటపాటల ద్వారా విద్యార్థులు సులభంగా విషయాలను అర్థం చేసుకొని తమ ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. శిబిరం ముగింపు సందర్భంగా బ్లూ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.




రోబోటిక్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకోగా, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, "వేసవి శిబిరాల ద్వారా పిల్లలు మొబైల్, టీవీలకు పరిమితం కాకుండా సమయాన్ని సృజనాత్మకంగా వినియోగించుకొని మేధాశక్తిని పెంపొందించుకుంటారనీ పేర్కొన్నారు. విద్యతో పాటు వినోదాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇవి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఉత్సాహంగా హ్యాపీ సండే....

**-- శారీరక, మానసిక ఆరోగ్యానికి వ్యాయామం అవసరం**


**-- మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
ప్రజల్లో శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హ్యాపీ సండే కార్యక్రమం హుజురాబాద్ పట్టణంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సెలవు దినం కావడంతో పట్టణ ప్రజలు, యువకులు, మహిళలు, వాకర్స్ పెద్ద సంఖ్యలో తరలివచ్చి మైదానాన్ని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని.. కేవలం వేదికపై ప్రసంగానికే పరిమితం కాకుండా, స్వయంగా యోగాసనాలు, కరాటే ప్రదర్శనల్లో పాల్గొన్నారు. విద్యార్థులు, శిక్షకులతో కలిసి ఆమె అడుగులు వేస్తూ పాల్గొన్న వారిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మైదానంలో ఏర్పాటు చేసిన యోగా, కరాటే, జుంబా నృత్య ప్రదర్శనలు వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచుతూ చూసేందుకు వచ్చిన పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ.. నేటి ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి తన కుటుంబం గురించి, సొంత ఆరోగ్యం గురించి పట్టించుకునే సమయం లేనంతగా బిజీ అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఏదైనా సాధించగలమనే విషయాన్ని చాలామంది ఆలస్యంగా గుర్తిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చాలా మంది వైద్యులు హెచ్చరించిన తర్వాతే నిద్ర లేచి వాకింగ్‌కు వస్తున్నారు. ఆ పరిస్థితి రాకముందే మన ఆరోగ్యం కోసం మనమే స్వచ్ఛందంగా ప్రతిరోజూ ఉదయం వ్యాయామం, యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలని, నిత్యం ఒత్తిడితో సతమతమయ్యే పట్టణ ప్రజలకు ఈ హ్యాపీ సండే ఒక మంచి రీఫ్రెష్‌మెంట్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ హంగామాలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు ఇల్లందుల సమ్మయ్య, మొగిలి, సొల్లు సునీత, నాంపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఆలేటి సుశీల, గొట్టే జమదగ్ని, ప్రముఖ నాయకులు కేసిరెడ్డి నర్సింహారెడ్డి, కోయల్కార్ బాలాజీ, తాళ్లపల్లి రమేష్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మతిన్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, మక్కపల్లి రమేష్, కరాటే మాస్టర్ బాపూరావుతో పాటు మున్సిపల్ అధికారులు రషీద్, ఇల్లందుల రమేష్, ప్రతాప రాజు, రమేష్, అనిల్, వెంకటేష్, డి. శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయికి తీసుకెళ్లాలని,




పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిపారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మండలం, జమ్మికుంట మండలం, కమలాపూర్ మండలం, వీణవంక మండలం, ఇల్లంతకుంట మండలం, హుజురాబాద్ పట్టణం, జమ్మికుంట పట్టణానికి చెందిన పార్టీ సమన్వయ కమిటి పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పేద ప్రజలకు గుది బండగా మారిన ఇసుక సరఫరా

**- ఉచితంగా అందిస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వం**

**- చుక్కలనంటుతున్న ఇసుక ధరలు**

**- పేదవాడికి ఇసుకను ఉచితంగా అందించాలి**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**

**అశ్వాపురం,ప్రభాతవార్త మే 24;**



పేదవాడి ఇంటి నిర్మాణానికి ఇసుక సరఫరా గుదిబండ గా మారిందని, ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల కోసం ఉచితంగా ఇసుక రవాణా చేస్తామని చెప్పి మాట తప్పారని, ఇప్పుడు పేద ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నానా అవస్థలు పడుతున్నారు అని అన్నారు,అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివారం వారు ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పోటీలు పడుతున్న గుత్తేదారులు,పేద ప్రజానీకానికి దొరకని ఇసుక పెద్ద పెద్ద నాయకుల కనుసైగల్లో ఒక దగ్గర నుంచి మరొక దగ్గరకు అక్రమ తోలకాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు,ఇసుక కొరత తో,అధిక ధరలతో సామాన్య ప్రజలు కనీసం గోడ కట్టుకునే పరిస్థితి కూడా ఈ రోజు లేదని,అదే క్రమంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరకని పరిస్థితి ప్రజాపాలనలో ఏర్పడిందని అన్నారు. ఈ సమస్యపై పేద ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా జిల్లా కలెక్టర్,ఉన్నత అధికారులు సామాన్య ప్రజలకు తగిన అందుబాటు ధరతో ఇసుక పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బూర్గంపహాడ్ మండలంలో పలువురు కార్యదర్శిల బదిలీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల సాధారణ బదిలీల లో భాగంగా మండల వ్యాప్తంగా పలు పంచాయతిల కార్యదర్శి లు బదిలీ అయ్యారు. బూర్గంపహాడ్ లో పనిచేస్తున్న ప్రభాకర్ కొత్తగూడెం బదిలీ కాగా నూతన పంచాయతీ కార్యదర్శి గా సంపత్ శ్రీనివాస్ రావు, ఇప్పటివరకు ఇరవెండి లో డిప్యూటేషన్ పై పనిచేసిన స్పందన పూర్తిస్థాయిలో ఇరవెండి పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టనున్నారు. టేకుల చెరువు పంచాయతీ కార్యదర్శి పనిచేసిన సరోజ ఇదే మండలంలోని తాళ్ల గొమ్మూరు పంచాయతీ కార్యదర్శి గా బదిలీ అయ్యారు. వేపలగడ్డ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న బిందుష బదిలీ కాగా నూతన పంచాయతీ కార్యదర్శి గా కిరణ్ కుమార్, పినపాక పట్టి నగర్ లో పనిచేస్తున్న విజయ్ ఇదే మండలంలోని లక్షీ మ్రపురం గ్రామ పంచాయితీ కార్యదర్శిగా బదిలీ, తాళ్ల గొమ్మూరు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న మురళి దుమ్ముగూడెం బదిలీ అయ్యారు. సారపాక పంచాయతీలో డిప్యూటేషన్ కార్యదర్శి గా పనిచేస్తున్న మహేష్ బదిలీ కాగా నూతన పంచాయతీ కార్యదర్శి గా జి రవికుమార్ బాధ్యత లు చేపట్టనున్నారు. నాగినేని ప్రోలు పంచాయతీ కార్యదర్శి బాలయ్యడిప్యూటేషన్ పై కరీంనగర్ చేస్తుండగా ఇన్చార్జిగా స్పందన పనిచేస్తున్నారు. ముసలిమడుగు పంచాయతీ కార్యదర్శి గా కిరణ్ కుమార్ డిప్యూటేషన్ పై సుజాతనగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు. కృష్ణసాగర్ పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి గ్రామపంచాయతీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఎంపీవో గా పనిచేసిన సునీల్ శర్మ డి ఆర్ డి ఏ విభాగంలోకి వెళ్లిన నాటి నుండి పోస్ట్ ఖాళీగా ఉంది. ఇన్చార్జిగా ఎంపీడీవో జమలారెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు ..

# నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం.

## ఇక రోళ్లు బద్దలయ్యే ఎండలు.

ఏన్కూరు,మే 24, (ప్రభాతవార్త :

ఎండల తీవ్రతను సూచించే రోహిణి కార్తె..నేటి నుండి25వ తేదీ సోమవారం నుండి ప్రారంభం అవుతుంది.రోహిణి కార్తె ఎప్పుడు? ఈ సమయంలో రోళ్ల పగిలే అంత ఎండలు ఎందుకు కొడతాయంటారు? రోహిణి కార్తె వచ్చేస్తుంది. ఇది వస్తుందంటే అందరూ భయపడ పోతుంటారు.ముఖ్యంగా పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఎందుకు అంటే? రోహిణి కార్తెలో ఎండలు మండిపోతాయి.వేడుగాలులు..ఎక్కువ వేడి ఎండతో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటారు.మరి అసలు ఈ రోహిణి కార్తె అంటే ఏమిటి ? ఇది ఎప్పుడు ప్రారంభం అవుతుంది.ఈ సమయంలో రోళ్లు కూడా పగులు తాయని ఎందుకు అంటారో ఇప్పుడు తెలుసుకుందాం.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. గ్రహాల రాజుగా పరిగణించే సూర్య భగవానుడు (ప్రతి సంవత్సరం) మే 25వ తేదీ రోహిణి నక్షత్రములోకి ప్రవేశించ నున్నాడు.దీంతో రోహిణి కార్తె ప్రారంభమవుతుంది.ఈ సమయంలో తీవ్రమైన ఎండ ఉంటుంది.ఇక రోహిణి కార్తె అంటే..సూర్యుడు ప్రతి 13 రోజులకు ఒక నక్షత్రంలో సంచారం చేస్తాడు.అయితే రోహిణి నక్షత్రములోకి సూర్యుడు సంచరించే సమయాన్ని రోహిణి కార్తె అంటారు.ఈ సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటమే కాకుండా..అ గ్ని ప్రమాదాలు కూడా..ఇప్పుడే ఎక్కువగా జరుగుతుంటాయి.ఇంకా ఈ రోహిణి కార్తె అనేది జూన్ 8వ తేదీ వరకు సూర్యుడు రోహిణి నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ పక్షం రోజుల పాటు ఎండలు మునుపెన్నడు లేని విధంగా భ గభగ మండ నున్నాయి.తరువాత మృగశిర కార్తె..ఆరుద్ర కార్తె..ప్రారంభం అవుతుంది.మృగశిర కార్తె అనేది వర్షాకా ల ప్రారంభానికి సూచిస్తుంది.ఈ సమయంలో ఆకాశం మొత్తం మబ్బులతో నిండి..చల్లటి వాతావరణం ఉంటుంది. వేసవి ముగిసిపోయి వర్షాకాలం ప్రారంభమయ్యే సమయం ఈ మృగశిర కార్తె..దీని తర్వాత వర్షాకాలం ఆరుద్ర కార్తె ప్రారంభం అవుతుంది.ఈ సమయంలో ఎక్కువగా చేలల్లో విత్తనాలు నాటడం వంటివి రైతులు చేస్తుంటారు.ఇక రో హిణి కార్తె వచ్చిన సమయంలో రోళ్లు పగిలే అంతా ఎండలు ఉంటాయి అంటారు పెద్దవారు.మరి అసలు ఈ కార్తె లో రోళ్లు పగిలే అంత ఎండలు ఎందుకు కొడతాయి అంటారో తెలుసుకుందాం..ఈ కార్తె మొత్తం చాలా ఉగ్ర రూపం లో సూర్యుడు ఉంటాడు అని చెబుతుంటారు పండితులు.సూర్యుడి ఉగ్రరూపం.భూమిఅట్టు కోలేదంట.దాని ప్రభా వం చాలా ఎక్కువగా ఉంటుంది.అందుకే ఈ 13 రోజులు తో పాటు తీవ్రమైన ఎండ..వేడి గాలులు..అగ్ని ప్రమాదా లు జరుగుతాయంట.సూర్యుడు అచ్చం అగ్నిగోళంలా ఉంటాడని చెబుతున్నారు నిపుణులు.ఇక రోహిణి కార్తెవచ్చి న సమయంలో రోళ్లు పగిలేంత ఎండలు ఉంటాయి అంటారు పెద్దవారు.మరి అసలు ఈ కార్తెలో రోళ్లు పగిలే అంత ఎండలు ఎందుకు కొడతాయి అంటారో తెలుసుకుందాం..అయితే ఈ సమయములో సూర్యుడు మన నెత్తి మీద కు అంటే..మాడు మీదకు వస్తాడంట..దాని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది.సూర్యుడు ఉగ్రరూపంలోకి మారి పోయి..నిప్పులు కక్కుతాడంట..దీంతో సూర్యుని కిరణాలు భూమిపై పడగానే తేమ మొత్తం హరించుకుపోతుం దంట.అంతే కాకుండా ఈ సమయంలో రాళ్లు..రోళ్లు..కూడా పగులు ఏర్పడతాయంట.అంటే అంత ఎండ ఉంటుం దంట. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి అని చెబుతారు.ముఖ్యంగా వృద్ధులు..చిన్నపిల్లలు..ఎ క్కువగా బయటకు రాకూడదని..సాయంత్రం అయితే తప్ప..బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్తుంటారు.అయితే ఇంత ముందు మే మొదటి వారం నుండే వడగాలువులు విపరీతంగా ఉండేవి.ఈ సంవత్సరం మూడవ వారంలో మాత్రమే వేడిగాలులు సెగ చూపింది.వాతావరణ శాఖ అధికారులు ఈనెల 20వ తేదీ నుండి ఐదు రోజులపాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవు అవుతాయి అంటూ కొన్ని జాగ్రత్తలు చూపించారు.గతంలో అయి తే రోహిణి కార్తెలో వర్షాలు పడి మృగశిర కార్తె లో పచ్చిక బయలు తిని..ముసలెద్దు సైతం రంకేసేది అనే నానుడి ఉంది.ఈ రోహిణి కార్తెలో ఏ విధంగా ఉండనుందో వేచి చూడాలి మరి.

**రోహిణి కార్తె వస్తే రోళ్లు పగులుతాయా ?**

వేసవికాలంలో వచ్చే ఎండలు ఒక ఎత్తు అయితే..రోహిణి కార్తెలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు మరో ఎత్తు.ఈ సమ యంలో సూర్యుడి కిరణాలు భూమిపై పడటం వల్ల ప్రతాపం తీవ్రస్థాయిలో ఉంటుంది.అందుకే మండే ఎండల తీ వ్రతను తెలపడానికి పెద్దలు రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయి..అనే సామెతను వాడుకలోకి తెచ్చారు. వ్యవసాయ పంచాంగం..

**ఏరువాక ప్రారంభం :**

సూర్యుడు ఏ నక్షత్రానికి దగ్గరగా ఉంటే..ఆ కాలానికి ఆ నక్షత్రం పేరుతో కార్తెగా పిలుస్తారు.ఏడాదికి మొత్తం 27 కా ర్తెలు ఉంటాయి.రోహిణి కార్తె ముగియగానే జూన్ 9వ తేదీ నుండి మృగశిర కార్తె ప్రారంభమవుతుంది.ఈ సమయంలోనే తొలకరి జల్లులు కురుస్తాయి.దీనిని బేస్ చేసుకొని రైతులు తమ పొలాలలో ఏరువాక పనులను ముమ్మరం చేస్తారు.

**రోహిణి కార్తె లో చేయకూడని పనులు..**

రోహిణి కార్తె లో ఈ పక్షం రోజులు పాటు సూర్యుడి తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల పెద్దలు కొన్ని నియమాలను సూచించారు.


**శుభకార్యాలు వద్దు..**


రోహిణి కార్తె సమయంలో ఎలాంటి శుభకార్యాలు..లేదా కొత్త పనులు ప్రారంభించకపోవడం మంచిది.ఆహార నియమాలు..శరీరంలో వేడి పెరగకుండా ఉండేందుకు మాంసాహారానికి దూరంగా ఉంటూ..

సాత్విక ఆహారం..ద్రవ పదార్థాలు ఎ క్కువగా తీసుకోవాలి.

**ప్రయాణాలు వాయిదా..**

ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకపోవడం ఉత్తమ ము.ముఖ్యంగా సుదూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి.







## ఘనంగా టీపీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు .

వీణవంక, (ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో నీ బస్ స్టాండ్ ప్రాంతములో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 62 వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ ల ఆధ్వర్యములో ఆదివారం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం రఘుపాల్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్,మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ మహేష్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి భాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి అందించారన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడని కొనియాడారు.రాబోయే కాలంలో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కర్ర భగవాన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ,జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,ఎల్లారెడ్డి,మధుకర్,సతీష్,తిరుపతిరెడ్డి,డైరెక్టర్ రషీద్ నాయకులు మోటము శ్రీనివాస్, మధుకర్ రెడ్డి,మిరియాల సమ్మిరెడ్డి,గాజుల శ్రీనివాస్,అందే కుమార్,రావర్తి రవి,నాగరాజు లతో పాటు






## ఎస్ ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన చౌదరి సంఘం

దమ్మపేట రూరల్ మే 24 (ప్రభాతవార్త :

దమ్మపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్ ని



ఆదివారం చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ కుమార్ ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతినేని శ్రీరామ్ వెంకట్రావు, గౌరవ అధ్యక్షులు గద్దిపాటి సత్యం, ఎలమర్తి కిషోర్ కుమార్, తూమాటి మల్లేశ్వరరావు, బోల్ల మోహన్ రెడ్డికి రావు, పెనికిలపాటి హరి నాయుడు, కృష్ణయ్య, కొంక అల్లాడ అప్పారావు,శ్రీనివాసరావు, ఈలప్రోలు కిరణ్ బాబు, పారుపల్లి భద్రం తదితరులు పాల్గొన్నారు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం..

### కొబ్బరి పీచు ఫ్యాక్టరీలో చెలరేగిన మంటలు

లక్ష్మీదేవిపల్లి, మే 24 (ప్రభాతవార్త:



మండలంలోని అనిశెట్టిపల్లి, కూనారం గ్రామాల్లో రైతులు తమ పంట పొలాల్లోని వ్యర్థాలను కాల్చేందుకు ఆదివారం నిప్పంటించారు. ఈ క్రమంలో మండుటెండలకు తోడు ఈదురుగాలులు తీర్వదంతో మంటలు భారీగా ఎగిసిపడుతూ పక్క పొలాలనుకున్న వ్యాపించాయి. అదేవిధంగా గ్రామంలో ఉన్న కొబ్బరి పీచు ఫ్యాక్టరీ చుట్టూ ఒకసారిగా మంటలు అంటుకోవడంతో స్థానికులు గమనించి అప్రమత్తమయ్యారు. వెంటనే ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న ఫైర్ ఇంజన్ గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది ఫ్యాక్టరీలో స్వల్ప నష్టం వాటి ఉన్నట్లు యజమానులు తెలిపారు.



## తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల గెస్ట్ టీచర్ పోస్ట్ లకు ఆహ్వానం

*వైరా టౌన్ మే 24 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల/ కళాశాల వైరా (బాలికలు), బూర్గంపాడు (బాలికలు) ఎన్కూర్ (బాలురు) నందు 2026 27 విద్యా సంవత్సరం లో ఇంగ్లీష్ మీడియం లో బోధించుటకు ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ లు గా పని చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలంగాణ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల రమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైరా, బూర్గంపాడు (బాలికలు) పాఠశాలలకు మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. జూనియర్ కళాశాల ల్లో మాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బోటనీ , జువాలాజి, సంస్కృత సబ్జెక్ట్ లు, పి జి టి . సంబంధిత పోస్టులలో పి జి,బి ఈ డి , టెట్. టి జి టి సంబంధిత పోస్టుల కు డిగ్రీ, బి ఈ డి టెట్ అర్హతలు గా నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణ గురుకుల పాఠశాల/ కళాశాల ఎన్కూర్ నందు అందజేయాలని తెలిపారు. దరఖాస్తులు 25 05 2026 నుండి 27 05 2026 సాయంత్రం వరకు మాత్రమే స్వీకరించబడునని తెలిపారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించు సమయమని, ఇతర వివరాల కోసం గురుకుల పాఠశాల వైరా, ఎన్కూర్, బూర్గంపాడు ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని వైరా ప్రిన్సిపాల్ బి రమ తెలిపారు.

## గ్రామదీపికల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

*తల్లాడ, మే 24, ప్రభాతవార్త*

గ్రామదీపికల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ లాల్‌మియా, టియుసిఐ సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ




దీపికలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం మండుటెండను సైతం లెక్కజేయకుండా చేస్తున్న సమ్మె నాల్గవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ తాము ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ విధులు నిర్వర్తిస్తుండగా న్యాయమైన సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సంఘం నాయకులతో బేషరతులు చర్చలు జరిపి ఆందోళన విరమించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.సుజాత, భానుశ్రీ, వేల్పుల కళావతి, నారికొండ అనసూర్య, కె. విజయలక్ష్మి, పంతంగి నాగ ప్రసన్న, వెంకటలక్ష్మి, లలిత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటి చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు ఎవరికి ఇచ్చినా తమకు ఆమోదయోగ్యమే

*తల్లాడ, మే 24, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీకు సంబంధించి సొసైటీ చైర్మన్‌లు, మండల పార్టీ అధ్యక్షులు పలువురు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఎవరికి ఇచ్చిన తమకు అభ్యంతరం లేదని మండల పరిధిలోని







కొత్త వెంకటగిరి, బిల్లుపాడు, రామచంద్రాపురం సర్పంచ్‌లు దీవెల వెంకటేశ్వరరావు, ఎనిక కృష్ణవేణి, తోట రామారావులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మండలంలో పదవులపై రాద్ధాంతం జరుగుతున్న నేపథ్యంలో ముగ్గురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే రాగమయి, జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ బాధ్యతలు ఎవరికి ఇచ్చినా మండల అభివృద్ధి కోసం బేధాభిప్రాయాలు లేకుండా కలిసి కట్టుగా పనిచేస్తామని అన్నారు. పాత కొత్త బేధాభిప్రాయాలు లేకుండా అందరు కలిసి పనిచేసే విధంగా నాయకులు కలిసి రావాలని ప్రకటనలో కోరారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

*వైరా టౌన్ మే 24 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మం సుడా చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మాలోక్ రాందాసు నాయక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 150 కార్లు ర్యాలీ తో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అభినందన సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనం వరకు భారీ



ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కు ఖమ్మం సుడా చైర్మన్గా నియమించటం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తున్నారని అన్నారు. పువాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఒక ఎంపీ స్థానం గెలుపొందేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సేలం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కాప మురళీకృష్ణ, దొడ్డ పుల్లయ్య, పమ్మీ అశోక్,పనితీ శ్రీనివాసరావు,మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, వీరంశెట్టి సీతారాములు, పనితి సైదులు,లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దాసరి దానియేల్,మచ్చ బుజ్జి, పొదిలి హరినాథ్, కొల్లి రమేష్ , బీడీకే రత్నం, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో 28వ తేదీన బహిరంగ వేలం.

### పరస ట్రస్టు చైర్మన్ ఈవో

*కారేపల్లి, మే24ప్రభాతవార్త*

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి, టెంటు సామాను సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు సంబంధించి మే 28 వ తేదీ ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో ఆదివారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఇటీవల వేలం నిర్వహించగా పాటదారులు రాకపోవడంతో28వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా వేలం పాటలు ఉంటాయని పేర్కొన్నారు.




## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట 16 రోజుల వేడుక

*కారేపల్లి మే 24 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రామలింగాపురంలింగం బంజర గ్రామాలలో గల అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్ట





అనంతరం ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ధ్వజస్తంభ ప్రతిష్ట పూజలు నిర్వహించి 16 రోజులు దాటడంతో వేడుకగా భక్తిశ్రద్ధలతో భక్తజనరంజకంగా నిర్వహించారు. ప్రముఖ అర్చకులు పమ్మిరాజు రామారావు ఆధ్వర్యంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఆకు,విశేష ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి సింధూరం,కుంకుమ,వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మహిళలు ఇంటి వద్ద నైవేద్యాలు తయారుచేసి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ధ్వజస్తంభ నిర్వాహక,ఆలయ కమిటీ సభ్యులు,సమీప గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముత్యాల, వీరన్న.

*కారేపల్లి మే 24 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామంలో ఇస్లావత్ పార్వతి లక్ష్మన్ నాయక్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు.ఆదివారం వారి వివాహ వేడుకకు మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల



సత్యనారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, తోపాటు సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు భూక్యా రంగారావు, మాజీ సర్పంచ్ భానోత్ కుమార్, గూగులోత్ భగవాన్ దాస్ ,ఖమ్మం జిల్లా లైవ్ వేదిక ఇన్చార్జి బానోత్ బాలు నాయక్ హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలిక సారయ్య, టిఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బొబ్బిలి బుజ్జి యాదవ్, స్థానిక వైద్యులు గూగులోత్ బాబూలాల్ , కృష్ణ నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్ నాయక్ ,జగన్, శోభన్ బాబు,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సమర్పణతో ముగిసిన గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు

*కారేపల్లి మే 24 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామం చెరువు వద్దగల గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఆదివారం బోనాలు సమర్పించడంతో ముగిసాయి ఈ నెల ఈ నెల 22వ తేదీన గంగమ్మ తల్లికి పవిత్ర జలాభిషేకం కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో గంపల కార్యక్రమం లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు ఆలయానికి .ఉదయం నుండే అమ్మవారికి భక్తితో బోనాలు సమర్పించి, భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. మాదారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతర కన్నుల పండుగగా జరిగింది.






# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే డాక్టర్ అభినందనలు...

**సత్తుపల్లి మే 24 ప్రభాతవార్త:**

తెలంగాణ పాలిసెట్ ఎంట్రన్స్ శనివారం ప్రకటించిన ఫలితాల్లో 120 కి 120 మార్క్బు తెచ్చుకోవడం ద్వారా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎండి. అర్ఫస్ అలీనిఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్,సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి. రెహానా కమల్ పాషా లుఅభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిమాట్లాడుతూపాలిటెక్నిక్ఎంట్రన్స్ఫలితాలలోసత్తుపల్లి కి స్టేట్ ఫస్ట్ ర్యాంకు రావడం ఇదే మొదటిసారి కావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థి అర్ఫజ్ అలీ మాట్లాడుతూఈ ప్రాంతంలో విద్యార్థులకు నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు విశ్వశాంతి విద్యార్థులు పాల్గొనేలా టీచర్లు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, డైరెక్టర్నరుకుళ్లసత్యనారాయణ మాట్లాడుతూమార్కులు, ర్యాంకులు మాత్రమే ధ్యేయంగా కాకుండా



విశ్వశాంతి లో విద్యార్థుల కుసబ్జెక్టు పట్ల అవగాహన కల్పిస్తారు అన్నారు.ఈకార్యక్రమంలో సత్తుపల్లి సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులుగాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, పలువురు కౌన్సిలర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు...

## - ప్రారంభించిన జిఎం...

**సత్తుపల్లి మే 24 ప్రభాతవార్త :**

సత్తుపల్లిలో రోజురోజుకు వేసవి తాపం తీవ్ర రూపం దాల్చుతుండటంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చూసిన మేరకు సింగరేణి యాజమాన్యం సత్తుపల్లి మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ, వెంగల్ రావు నగర్ లోని చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ చలివేంద్రాలు వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి సింగరేణి సౌజన్యంతో ఏర్పాటు చేయడం మైనదనీ వారు తెలిపారు. ఈ




కార్యక్రమంలో జేవియర్ ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, ఆర్టీసీ అధికారులు వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 24:**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. జూలూరుపాడులోని రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న పంటను కేవలం 20 శాతం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందని, మిగిలిన పంటను రైతులు ప్రవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రబీలో సీజన్లో రైతుల ఖాతాకు జమ రైతు భరోసా సాయం ఇంతవరకు అందలేదన్నారు. 2 లక్షల రూపాయలు దాటిన రైతులకు



బ్యాంకుల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన పాలకులు హామీని నెరవేర్చటంలో విఫలమయ్యారని ఆరోపించారు. రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని భీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు సిరిపురపు ప్రసాద్, పుల్లారావు, వెంకటేశ్వర్లు నర్వనేని కృష్ణ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలతో రైతుల్లో ఆందోళన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 24:**

గత పది రోజులుగా వాతావరణంలో ఉష్ణోగ్రత తీవ్రత రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. మండే ఎండలతోపాటు వడగాలులు వీస్తుండడంతో అటవీ, రెవెన్యూ ప్రాంతాల్లోని గుట్టల్లో, అడవుల్లో మంట రాజుకుంటుంది. గుట్టల ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెట్లు, పొదలు కాలుతూనే దర్శనమిస్తున్నాయి. ఈ వేసవి సీజన్ ప్రారంభంలోనే వినోబానగర్ ప్రాంతంలో మధ్యాహ్నం సమయం పామాయిల్ తోటలో చెలరేగిన మంటలు ఆ ప్రాంతమంతా వ్యాప్తి చెందాయి. మిరప, మొక్కజొన్న పంటలు ప్రమాదంలో దెబ్బతిన్నాయి. ఇదే తరహాలో జూలూరుపాడు పరిధిలో వరి కోతల ముగింపు అనంతరం చేలలో ఉన్న గడ్డికి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలతో వ్యాప్తి చెందింది. రెండు రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో సీతారామ ప్రాజెక్ట్ కార్యాలయం సమీపంలోని జామాయిల్ తోటకు నిప్పు అంటుకుంది. ఆ ప్రాంతంలో తెల్లారిందాకా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈనేపథ్యంలోనే ఆదివారం మధ్యాహ్నం జూలూరుపాడు నుంచి ఒంటెగుడిసె వెళ్లే మార్గంలో





ఉన్న గుట్టల్లో ఎండ తీవ్రత దృష్ట్యా మంటలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న ఆ ప్రాంత రైతులు పోలీసులకు సమాచారం అందించటంతో కొత్తగూడెం మంచి ఫైర్ ఇంజన్ తో వచ్చిన సిబ్బంది గుట్టలపై మంటలను ఆర్పారు. ఈ ప్రాంతాల్లో జామాయిల్, పామాయిల్ తోటలు ఎక్కువగా ఉండటంతో రైతులు ఎండల తీవ్రత దృష్ట్యా ఎప్పుడు అగ్ని ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. వరుస ప్రమాదాలతో పోలీస్ శాఖ సైతం అప్రమత్తంగా ఉండటంతో పాటు, రైతులు, ప్రజలకు తగు సహాయం అందించేందుకు నిత్యం సిద్ధంగా ఉంటుంది.

# అంబేద్కర్ సెంటర్ వద్ద తాగునీటి పైప్‌లైన్ లీకేజీపై మేయర్ మూడ్ గణేష్ ఆగ్రహం

**పాల్వంచ, మే 24,ప్రభాతవార్త :**

పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా గత రెండు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మేయర్ మూడ్ గణేష్ ఆదివారం ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.లీకేజీ జరిగిన ప్రాంతానికి సంబంధిత అధికారులను వెంటనే పిలిపించి సమస్య పరిష్కారంలో నిరక్ష ్యం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. ఎండాకాలంలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి ఈరోజు సాయంత్రం లోపల పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, రేపటి ఉదయం నుంచే



పాల్వంచ పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మేయర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

# మండే ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్



**కల్లూరు, మే 24, ప్రభాతవార్త:**

సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్రతలు చాలా తీవ్రంగా ఉండబోతున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని లేనిచో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ సూచిస్తున్నారు.

## - తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

ఎండలో ప్రయాణాలు శారీరక శ్రమ కలిగించే పనులు మానుకోవాలి. అత్యవసరమైతేనే బయటకు రావాలి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో బయటకు రాకుండా ఉండటం మంచిది. ఎండలో బయట తిరిగేవారు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ముఖానికి రుమాలు ధరించాలి. తెల్లటి వదులైన నూలు వస్త్రాలను ధరించడం మంచిది. ప్రయాణాల్లో కానీ ఇంట్లో ఉన్నప్పుడు కానీ తరచుగా మంచినీరు నిమ్మరసం లేదా మజ్జిగ రసాన్ని కొద్దికొద్దిగా తాగుతూ ఉండాలి. నూనె పదార్థాలను మరియు బయట ఆహార పదార్థాలను మరియు మాంసాహారాన్ని తినడం వీలైనంతవరకు నివారించాలి. తేలికగా జీరణమయ్యే కూరగాయలు పండ్లు పండ్ల రసాలు కొబ్బరి నీళ్లు మజ్జిగ రసం వంటివి ఎక్కువగా తీసుకోవాలి. వేసవిలో మద్యపానం మరియు ధూమపానానికి దూరంగా ఉండాలి. ఇంటిలో ఫ్యాన్లు కూలర్లు మరియు ఏసీలు వంటివి వినియోగించాలి. ఇంటిలో ఎల్లప్పుడూ తలుపులు మరియు కిటికీలు తెరిచి గాలి వీచే విధంగా ఉంచాలి. చిన్నపిల్లలు గర్భిణీలు వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి.

## - వడదెబ్బ లక్షణాలు...

వడదెబ్బ తగిలిన వారిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం చెమటలు పట్టడం తలనొప్పి వికారం వాంతులు గుండె దడ ఆయాసం మతిభ్రమించడం స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయి. వడదెబ్బ తగిలిన వారిని నీడ ఉన్న ప్రదేశానికి కానీ ఫ్యాన్ కిందకు కానీ తీసుకువచ్చి వస్త్రాలను వదులు చేసి తడిగుడ్డతో శరీరాన్ని తుడవాలి. ఓ ఆర్ ఎస్ ద్రావణం లేదా ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగించి వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. బస్టాండులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉపాధి హామీ పనులు గ్రామపంచాయతీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు వంటి చోట్ల ప్రజల అవసరం కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచడం జరిగింది అని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ తెలిపారు.

# మోటమర్రిలో భారీగా సుబాబుల్ తోటలు దగ్ధం..

## - కావాలని కొందరు నిప్పు పెడుతున్నారు

**బోనకల్,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన పలువురి సుబాబుల్ తోటలుఖి అగ్నికి ఆహుతి అయ్యాయి. అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్రస్తుత తరుణంలో నిప్పు అంటిస్తేవచ్చని చెట్లు సైతం క్షణాల్లో కాలి బూడిదగా మారుతున్నాయి. నుబాబుల్ తోటల పక్కన సాగు చేసిన మొక్కజొన్న పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో మోటమర్రి గ్రామానికి చెందిన సుమారు 60 ఎకరాల సుబాబుల్ తోటలు దగ్ధమైనట్లు బాధిత రైతులు కంచేటి ప్రసాద్, బత్తినేని తిరుపతి స్వామి, బత్తినేని రోజా రాణి, మేడా రామారావు, మేడా అప్పారావు, పారా గంగాధర్ తెలిపారు. వీరికి చెందిన సుమారు 40 ఎకరాలు పూర్తిగా కాలిపోవటంతో వారికి తీవ్రంగా నష్టం జరిగింది. కొందరు కావాలని సుబాబుల్ తోటలకుఖి నిప్పు పెడుతున్నారని వారు ఆరోపించారు. కక్షతో సుబాబుల్ తోటలకు నిప్పు పెట్టి నష్టం చేకూర్చితే దానికి తగిన మూల్యం చెల్లించుకొంటారని వారు హెచ్చరించారు.



## టిపిసిసి అధ్యక్షులు పుట్టినరోజు సందర్భంగా ఇల్లందకుంట దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది



కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రజా సేవే లక్ష ్యంగా నిరంతరం పార్టీ బలోపేతానికి, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ గారు యువతకు ఆదర్శప్రాయ నాయకుడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న సేవలు విశేషమైనవి. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమన్వయంతో ముందుకు నడిపించే నాయకత్వం ఆయన సొంతమని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, బీసీల సాధికారత, సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఆయన నిత్యం ప్రజా సేవలో నిమగ్నం కావాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, మరిన్ని ఉన్నత పదవులు కలగాలని ఆకాంక్షి స్తూ, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కనుమల్ల సంపత్, ఎక్కిటి సంజీవరెడ్డి, సర్పంచులు కోరుకండ్ల శ్రీనివాస్, ఆరెల్లి రమేష్, బైరెడ్డి కొండల్ రెడ్డి, జిల్లెల్ల సందీప్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గైకోటి రాజు, దంసాని తిరుపతి, భోగం పృథ్వీరాజ్, ఆరే రమేష్ రెడ్డి, గూడపు ఓదెలు, మారపల్లి వేణు, కొత్తూరు రాజేందర్, జక్కు కుమార్, మారేపల్లి వంశీ, జలంధర్ రెడ్డి, ధార నరేష్, బోయిన్ విష్ణులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడిపల్లి తాటి ఈత వనం అగ్నిప్రమాద బాధిత గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.....

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈత,తాటి వనం పూర్తిగా దగ్ధమై గౌడ సోదరులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన గౌడ బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని సందర్శించి అగ్ని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం కారణంగా జీవనాధారం కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.బాధితులకు తక్షణ నష్టపరిహారం అందించాలంటూ జిల్లా అదనపు కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అలాగే ఎక్సైజ్ సీఐ తో మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా బాధిత కుటుంబాలకు వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి గౌడ సోదరులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటు కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావెద్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, స్థానిక నాయకులు, గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మేరీమాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ప్రారంభం

### పతాకావిష్కరణతో ప్రారంభించిన ఖమ్మం మేత్రాసనం

### కోశాధికారి సురేపల్లి ఐజక్, పాలేరు ఫాదర్ కొమ్ము అంతొని

**కూసుమంచి,మే24 ( ప్రభాతవార్త ) :**

కూసుమంచి మండల పరిధిలోని పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్ర ద్వితీయ మహోత్సవాలు ఆదివారం వేడుకగా ప్రారంభమయ్యాయి. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలలో తొలిరోజు ఖమ్మం మేత్రాసనం కోశాధికారి ఫాదర్ సురేపల్లి ఐజక్ ప్రత్యేక ప్రార్థనలతో పతాకావిష్కరణ చేసి మహోత్సవాలను ప్రారంభించారు. తొలుత





పుణ్యక్షేత్రంలో మేత్రాసనం కోశాధికారి ఫాదర్ సురేపల్లి ఐజక్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ. ఫాదర్ కొమ్ము అంతోని, రెవ. ఫాదర్ విజయ్, రెవ.ఫాదర్ నవీన్, సిస్టర్లు, బ్రదర్లు, భక్తులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవ. ఫాదర్ సూరెపల్లి ఐజక్ మాట్లాడుతూ.. పాలేరు ప్రాంతంలో ఫాదర్ కొమ్ము అంతోని ఆధ్వర్యంలో నిర్మితమైన ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపం భక్తులకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రేరణనిస్తోందని తెలిపారు. దేవుని మహాకృపతో ఈ పుణ్యక్షేత్రం ద్వారా అనేక అద్భుతాలు, స్వస్థతలు జరుగుతున్నాయని, భక్తులు తమ అనుభవాలను సాక్ష్యాల రూపంలో తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జరిగే ప్రార్థన కార్యక్రమాల్లో భక్తులు భక్తి, విశ్వాసాలతో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ మాట్లాడుతూ పాలేరు పుణ్యక్షేత్ర మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయని , ఈ వేడుకలు ఈనెల 30వ తేదీ వరకు జరుగుతాయి అన్నారు. చివరి రోజు 30వ తేదీన జరిగే ముగింపు ఉత్సవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

## కమలాపూర్‌లో ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**కమలాపూర్: ప్రభాత వార్త.**

టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్ మోటం కుమార్ స్వామి ఆధ్వర్యంలో, పార్టీ శ్రేణులతో ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డిసిసి జనరల్ సెక్రెటరీ మాట్లా రమేష్ మాట్లాడుతూ, “బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపారు. ఆయన నాయకత్వంలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతోంది“ అని కొనియాడారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, “కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని నెరవేరుస్తోంది. ముఖ్యంగా బీసీలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోంది. టీపీసీసీ అధ్యక్షుడి దిశానిర్దేశంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నాం“ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోకమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్,డిసిసి కార్యదర్శి ఆడెపు విజయ, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, పార్టీ నాయకులు, శ్రేణులు, పెరుమాండ్ల పరుశురాములు,శ్రీనివాస్, భరత్, కృష్ణమూర్తి, నరసింహారెడ్డి, సాంబయ్య, రాజిరెడ్డి, కనకరత్నం, మహేష్, మిట్టపల్లి సుభాష్, అంకుష్, సారంగపాణి, రవికుమార్, భాష బోయిన రమేష్, గాలిబు నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల శ్రీనివాస్, శ్రీకాంత్,పుల్ల శోభన్, శివానందం, భద్రయ్య, రమేష్ మహేందర్, రాజు, పాల్గొన్నారు.






## పొలాల్లో పంట వ్యర్థాలను తగలబెడితే చర్యలు

**నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త:**

రైతులు పంట పొలాల్లో పంట వ్యర్థాలను తగలబెడితే అట్టి రైతుల పై చర్యలు చేపడతామని నేలకొండపల్లి మండల తహసిల్దార్ పి.రాంప్రసాద్,



ఎంపీడీవో యం. యర్రయ్య ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో కొందరు రైతులు పొలాల్లో ఉన్న పంట వ్యర్థాలను నిప్పు పెట్టడం వలన పక్కనే ఉన్న జామాయిల్ తోట పూర్తిగా దగ్ధమైందని వారు చెప్పారు. పొలాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వలన ఆ పక్కనే ఉన్న గడ్డివాములు, మామిడి తోటలు, జామాయిల్ తోటలు, పూరి గుడిసెలు కాలిపోయే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరించారు. పొలాల్లో పంట వ్యర్థాలను రైతులు తగలబెట్టకుండా ఉండే విధంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, గ్రామ పాలన అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ సహాయకులు గ్రామాల్లో రైతులకు తెలియజేయాలని, దాని వలన జరిగే నష్టాన్ని వారికి వివరించాలని వారు చెప్పారు.

## మండుటెండలో దీక్ష: స్పృహ తప్పి పడిపోయిన వివోఏ అరుణ

**తిరుమలాయపాలెం, మే 24 (ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివోఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. భానుడి ప్రతాపాన్ని సైతం లెక్కచేయకుండా వివోఏలు పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో బచ్చోడు గ్రామ వివోఏ పోలిశెట్టి అరుణ దీక్షలో ఉండగానే ఒక్కసారిగా సొమ్మసిల్లి కుప్పకూలిపోయారు. దీంతో దీక్షా శిబిరం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తోటి వివోఏలు, స్థానికులు వెంటనే స్పందించి ఆమెను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు చికిత్స అందుతోంది. ఉదయం నుంచి ఆహారం, నీళ్లు ముట్టకుండా మండుటెండలో నిరాహార దీక్ష చేయడంతోనే అరుణ అస్వస్థతకు గురైనట్లు సహచర వివోఏలు తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహించిన వివోఏలు ప్రభుత్వ నిరక్ష ్య వైఖరిపై మండిపడ్డారు. “గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలను గడపగడపకు చేర్చేది మేమే. అయినా కనీస వేతనం లేక, ఉద్యోగ భద్రత లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాం. పెండింగ్ బకాయిలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏళ్లుగా మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు“ అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరాన్ని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి వివోఏలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీక్ష చేస్తున్న వారి ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అరుణకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అరుణను మాజీ సర్పంచ్, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పరామర్శించారు. ఆమెకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. కుటుంబాలను వదిలి ఎండనకా వాననకా పోరాడుతున్న తమ ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే స్పందించాలని వివోఏలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పంట అవశేషాలను కాల్చవద్దు

**గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్**

**సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి**



కొత్తగూడెం, మే 24 ప్రభాతవార్త

పంట అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామం లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నా యని తెలిపారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవది. లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మా ట్లాడుతూ మంత్రి వర్గం సన్‌ఫ్లవర్ కొను గోలుకు ఆమోదం తెలిపిందని, అవ సరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్స వాలను సజావుగా నిర్వహిం చాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మే 24 ప్రభాతవార్త

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుం దని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.


# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



విరాహత్ అలీ, కూనంనేని, రాంనారాయణ సంభాషణలు



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ



కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానిస్తున్న దృశ్యం

**జర్నలిస్టుల సంక్షేమానికి పాలకులు చొరవచూపాలి**

**70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన యూనియన్లో ఉండటం గర్వకారణం**

**వృత్తికి కళంకం తెచ్చే కలుపు మొక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**టియూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి రామ్‌నారాయణ**

కొత్తగూడెం, మే 24 ప్రభాతవార్త:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టియూడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. టియూడబ్ల్యూజే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ పూర్వ అధ్యక్షులు ఇమ్మంది ఉదయ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా మృతి చెందిన జర్నలిస్టు మిత్రుల జ్ఞాపకార్థం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గలిగిన జర్నలిస్టు యూనియన్ సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమన్నారు. ఆ నాటి నుండి నేటి వరకు యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో బలమైన యూనియన్గా ఉందని, దేశంలోనే నెంబర్ వన్ సంఘంగా ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం నిరంతరం ప్రభుత్వానికి వినతులు అందిస్తూనే ఉన్నామని, ఉమ్మడి తెలుగు రాష్ట్రం వ్యాప్తంగా ఇప్పటికే 47 వేల అక్రిడేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. వృత్తికే కళాంకాన్ని తెచ్చే కలుపు మొక్కల భరతం పట్టాలని చెప్పారు. బ్లాక్ వెతికిపట్టుకుని వృత్తి నుండి తప్పించాలన్నారు. సమాజాన్ని జాగృతం చేయాలనే తపన జర్నలిస్టుల మదిలో అనునిత్యం ఉండాలని, అలాంటి వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియూడబ్ల్యూజే (ఐజేయు) నిత్యం ముందడుగులో ఉంటుందని, వృత్తిలో ఎదురయ్యే ఆటుపోట్లకు జర్నలిస్టులు భయపడకుండా నిజాన్ని నిర్భయంగా బహిర్గతం చేయాలన్నారు. కత్తిమీద సాములాంటిది ఇ జర్నలిస్టు వృత్తని, అలాంటి జర్నలిస్టులు సమాజ మేలుతో పాటు తమ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేయాలని టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కే రామ్నారాయణ అన్నారు. అనగారిన వర్గాల గొంతుకగా జర్నలిస్టులు ఉన్నారని, అలాంటి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల కోసం యూనియన్ తొలినాళ్ల నుండి రాజీలేని పోరాటం సాగిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నోచుకోక పోవడంతో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్మం తర వద్ద మన గళం వినిపించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డితో కలిసి యూనియన్ అధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు వివరించామని, వాటి పరిష్కారానికి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి సాగుతోందని, నూతనంగా ఏర్పాటైన జిల్లా కార్యవర్గం ప్రతీ మూడునెలలకోసారి సమావేశాలు , సెమినార్లు నిర్వహించుకోవాలని, నానాటికి పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకుని వృత్తిలో నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవాలని సూచించారు.

**టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా రత్నం**

టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా జాగు వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శిగా జునుమాల రమేష్, కోషాధికారిగా శీమకుర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా 3వ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా మహా సభఆమోదించింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాటాడుతూ... జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు సాగిస్తామని హామీ ఇచ్చారు.



జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల విలేకరుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రతీ మూడు నెలలకు ఓ సారి కమిటీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు వృత్తి నైపుణ్యాన్ని మరింతగా మెరుగువురుచుకునేందుకు సెమినార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కోశాధికారితో పాటు తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామ్నారాయణ, జర్నలిస్టు నాయకులు వేణు, వెంకట్రావు. ఏనుగు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్తో పాటు జిల్లాలోని జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు చెప్పారు. అదేవిదంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని కూడా ఈసందర్భంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆర్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా జి నాగచంద్ర, కోషాధికారిగా ఎన్ రాజేష్ తో పాటు ఉపాధ్యక్షులుగా ప్రభుదాస్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా టి. రవికుమార్, శ్రీహరితో పాటు మరో 13 మందిని ఇసి మెంబర్లా ఎనుకున్నారు.